నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం
మార్కాపురం
బాపట్ల

గురువారం | 5 ఫిబ్రవరి 2026 | పేజీలు 8




8 లో...

## ఒంగోలు- కర్నూలు విస్తరణకు గ్రీన్‌సిగ్నల్

### రూ.611 కోట్లతో 109 కిలోమీటర్ల మేర నాలుగు లైన్లకు విస్తరణ

### రాయలసీమ- కోస్తాకు కొత్త కనెక్టివిటీ కోసం డిపిఆర్ సిద్ధం

రాష్ట్రంలో రహదారి మౌలిక వసతుల బలోపేతానికి మరో కీలక అడుగు పడింది. ఒంగోలు-కర్నూలు రహదారిని నాలుగు లైన్ల హైవేగా విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం డీపీఆర్ ( ప్రాజెక్టు నివేదిక)ను సిద్ధం చేసింది. ఈ ప్రాజెక్టును రూ.611 కోట్ల అంచనా వ్యయంతో అమలు చేయనున్నారు. మొత్తం 109 కిలోమీటర్ల పొడవునా ఈ రహదారిని నాలుగు లైన్లుగా అభివృద్ధి చేయనుండగా, పనులు పూర్తయితే కోస్తా-రాయలసీమ మధ్య రవాణా మరింత వేగవంతం కానుంది. ఒంగోలు, మార్కాపురం, నందికొట్కూరు మార్గంగా కర్నూలును కలిపే ఈ రహదారి, వాణిజ్యంతో పాటు ప్రయాణికుల రాకపోకలకు కీలకంగా మారనుంది.

## గురుకులాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

### ఉత్తీర్ణత శాతం పెంచితే డిసివోలు, ప్రిన్సిపాళ్లకు సన్మానాలు

### మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

### డీసీవోలు, ప్రిన్సిపాల్స్ జామ్ సమావేశంలో మంత్రి స్వామి





ఒంగోలు, మేజర్‌న్యూస్: డా.బి.ఆర్.అంబేద్కర్ గరుకులాల్లో 100 శాతం ఉత్తీర్ణత, 100 శాతం అడ్మిషన్లే లక్ష్యంగా సిబ్బంది పనిచేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. బుధవారం తాడేపల్లి ఎపిఎస్‌డబ్ల్యుఆర్‌ఇఐఎస్ కార్యాలయంలో డీసీవోలు, ప్రిన్సిపాళ్ళతో మంత్రి జామ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. పది, ఇంటర్ పరీక్షలకు విద్యార్థుల సన్నద్ధం, వచ్చే విద్యా సంవత్సరం అడ్మిషన్లపై సుమారు 3 గంటల పాటు ఈ సమావేశంలో మంత్రి సమీక్షించారు. పాఠశాలల వారీగా ఎంత మంది విద్యార్థులు పాస్ అవుతారు, ఎంతమంది విద్యార్థులు ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నారో మంత్రి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి. ఉత్తీర్ణత శాతం పెంచితే డిసివోలు, ప్రిన్సిపాళ్లకు సన్మానాలు చేస్తాం, ఉత్తీర్ణతా శాతం తగ్గితే మెమోలు జారీ చేస్తాం. వచ్చే విద్యా సంవత్సరం అడ్మిషన్లపై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలి. ప్రభుత్వ కార్యాలయాలు, స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కార్యాలయాల్లో బయట ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలి. అడ్మిషన్ల పెంపునకు ఆయా జిల్లాల కలెక్టర్లు, స్థానిక ఎమ్మెల్యేల సహకారం తీసుకోవాలి. పేద విద్యార్థుల భవిష్యత్తు, సంక్షేమంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. ప్రస్తుతం ఉన్న నీట్, ఐఐటీ ఎక్సలెన్సీ సెంటర్లను మరిన్ని ఏర్పాటు చేస్తాం. ప్రిన్సిపాళ్లు విద్యార్థుల చేత ఎంసెట్, ఐఐటీ, నీట్, పలు ప్రఖ్యాత యూనివర్సిటీలకు దరఖాస్తులు చేయించాలి. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. సిబ్బంది బాధ్యతయుతంగా పనిచేసి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు కృషి చేయాలని మంత్రి అన్నారు. ఈ సమావేశంలో ఎపిఎస్‌డబ్ల్యుఆర్‌ఇఐఎస్ సెక్రటరీ వి.ప్రసన్న వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఫలాలు ప్రజలకు చేరువ కావాలి

### పేదల అభ్యున్నతికి ప్రాధాన్యతనివ్వాలి

### సంక్షేమ పథకాల అమలుకు నిధులను సద్వినియోగ పరచాలి

### ఏపి శాసన సభ ఎస్టిమేట్స్ కమిటీ సమావేశంలో ఛైర్మన్ వి.జోగేశ్వరరావు




ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం పేదల అభ్యున్నతికి, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు కేటాయిస్తున్న నిధులను సద్వినియోగం పరచడమే ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎస్టిమేట్స్ కమిటీ ప్రధాన లక్ష్యమని ఆ కమిటీ ఛైర్మన్ వి.జోగేశ్వరరావు చెప్పారు. బుధవారం ఉదయం ఒంగోలు కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎస్టిమేట్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కమిటీ ఛైర్మన్ వి.జోగేశ్వరరావుతో పాటు సభ్యులు మద్దిపాటి వెంకటరాజు, వి.వి.సూర్యనారాయణరాజు, అసిస్టెంట్ సెక్రటరీ భిక్షం, ఒంగోలు, మార్కాపురం జిల్లాల జాయింట్ కలెక్టర్లు కల్పనాకుమారి, పి.శ్రీనివాసులు, కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశీ తదితరులు హాజరయ్యారు. సమావేశంలో తొలుత జిల్లాలో ప్రజా సంక్షేమం, అభివృద్ధికి సంబంధించి 2019-20, 2020-21, 2021-22 ఆర్థిక సంవత్సరాల్లో ప్రభుత్వం విడుదల చేసిన బడ్జెట్ కేటాయింపులు, ఖర్చుల వివరాలను ఆయా శాఖల అధికారులు కమిటీ సభ్యులకు వివరించారు. ఐసిడిఎస్, డీఆర్డిఎ, వ్యవసాయ,

మిగతా 6లో

## గ్రామీణ విద్యార్థులకు దాతల సహకారం మరువలేనిది

### 300 మంది విద్యార్థులకు సైకిళ్లు పంపిణీలో మంత్రి గొట్టిపాటి రవికుమార్




బల్లికురవ, మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంతాలలో విద్యను అభ్యసించే విద్యార్థుల సౌలభ్యం కోసం ఉచిత సైకిళ్ల పంపిణీని దశలవారీగా పూర్తి చేయనున్నట్లు రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలియజేశారు. బుధవారం సాయంత్రం మండలంలోని కొమ్మినేనివారిపాలెం, వల్లాపల్లి, అంబటి పూడి గ్రామాల్లో జరిగిన సైకిళ్ల పంపిణీకి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని పార్టీ శ్రేణులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని 11 వేల మందికి పైగా విద్యార్థులకు దశలవారీగా స్వచ్ఛంద సంస్థలు దాతల సహకారంతో సైకిళ్ల పంపిణీ కొనసాగుతుందన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న ఈ సహకారాన్ని సద్వినియోగం

మిగతా 6లో

## అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేయాలి

### రహదారుల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి

### జిల్లా అధికారుల సమావేశంలో కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

సూర్యప్రతినిధి, బాపట్ల



ప్రభుత్వ ఆలోచనలకు తగినట్టుగా అభివృద్ధి కోసం అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ తెలిపారు. ఎన్‌హెచ్‌ఏ, ఆర్‌అండ్‌బి రహదారుల నిర్మాణం, అభివృద్ధి పనులపై సంబంధిత శాఖల అధికారులతో బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో ఆయన సమావేశం నిర్వహించారు. బాపట్ల జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులన్ని ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అభివృద్ధిలో బాపట్ల జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. మీ ముందున్న లక్ష్యాలను చేరుకునేలా అధికారులు మీ పనితీరును మెరుగుపరుచుకోవాలని సూచించారు. అవిశ్రాంతంగా పనిచేస్తేనే ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలలో పురోగతిని సాధించగలమన్నారు. మీ ముందున్న లక్ష్యాలను వేగంగా చేరుకోగలిగితే బాపట్ల అన్ని రంగాలలో

మిగతా 6లో

## తెరమీదకు కొత్తపట్నం రోడ్డు విస్తరణ అంశం

### కౌన్సిల్‌లో ఆమోదానికి ప్రతిపాదన, 10న సమావేశం

### 130 అంశాలతో అజెండాను సిద్ధం చేసిన అధికారులు

8 లో...

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల




## బాలకోటేశ్వరస్వామి హుండీలు లెక్కింపు

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: అమృతలూరు మండలం గోవాడ గ్రామంలో విచ్చేసి యున్న శ్రీ బాల కోటేశ్వర స్వామి వారి దేవస్థానంలో గల హుండీలను బుధవారం దేవస్థానం చైర్మన్, కమిటీ సభ్యులు, అధికారుల సమక్షంలో తెరచి లెక్కించడం జరిగింది అని ఆలయ ఈవో వర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం ది.01.03.2025 నుండి ది.03.02.2026 వరకు ,11 నెలల కాలానికి, హుండీలలో భక్తులు సమర్పించిన కానుకల రూపేణ రూ.4,70,918/- లు వచ్చాయి అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ పావులూరి రమేష్, ధర్మకర్తల మండలి సభ్యులు, తెనాలి దేవదాయ ధర్మదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఎం వెంకటేశ్వరరావు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.




## ఎపిఎస్ఎస్‌సిఎ డైరెక్టర్‌గా మాలెంపాటి బాధ్యతలు

కారంచేడు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తన ధ్రువీకరణ సంస్థ బోర్డు డైరెక్టర్ గా కారంచేడు మండలం స్వర్ణ గ్రామానికి చెందిన మాలెంపాటి సత్యనారాయణ బుధవారం బాధ్యతలను స్వీకరించారు. ఈ మేరకు APSS-CA సంస్థ డైరెక్టర్ యడ్లపల్లి సతీష్ నియామక పత్రాన్ని అందించారు ఈ సందర్భంగా మాలెంపాటి సత్యనారాయణ మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తనకు అవకాశం కల్పించిన పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.రైతుల ప్రయోజనాలు కాపాడే దిశగా అనునిత్యం కృషి చేస్తానని అన్నారు.



## వీరయ్యకు రూ.6 లక్షల చెక్కు పంపిణీ

పర్చూరు, మేజర్‌న్యూస్: ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సిఫారసు మేరకు పర్చూరు మండలం ఉప్పుటూరు గ్రామానికి చెందిన పాలేరు వీరయ్యకు అత్యవసర చికిత్స కొరకు ఎల్ఓసి ద్వారా 6,00,000 రూపాయల చెక్కు మంజూరైంది. బాధిత కుటుంబానికి చెక్కును మాల కార్పొరేషన్ చైర్మన్ విజయ్ కుమార్, ఏలూరి క్యాంపు కార్యాలయం ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు కృతజ్ఞతలు తెలపారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

యద్దనపూడి, మేజర్‌న్యూస్: పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సిఫార్సు మేరకు యద్దనపూడి మండలం తను బొద్దువారిపాలెం గ్రామానికి చెందిన తలపల అంకమ్మరావు కు అత్యవసర చికిత్స కొరకు ఎల్ఓసి ద్వారా 2,01,460.రూపాయలు మంజూరయ్యాయి. చెక్కును ఏలూరి క్యాంపు కార్యాలయంలో క్యాపు కార్యాలయ ప్రతినిధులు బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి చంద్రబాబు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఈద్గా అభివృద్ధి పనులకు శంకుస్థాపన





రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి ముస్లిం సోదరులు దైవ సన్నిధిలో ప్రశాంతమైన వాతావరణంలో ప్రార్థనలు జరుపుకోవాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ 30 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయించారని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అనగాని శివప్రసాద్ అన్నారు. బుధవారం రేపల్లె పట్టణంలో ఈద్గా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా అభివృద్ధికి నోచుకోని ఈద్గా కు పది లక్షల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ అభివృద్ధి పనులకు అనగాని శివ ప్రసాద్, షేక్ మజీద్, చల్లపల్లి భాష, ఒక్కొక్కరు లక్ష రూపాయల చొప్పున నగదు ను ఈద్గా కమిటీ వారికి అందించారు. ఈ కార్యక్రమంలో ఈద్గా ప్రెసిడెంట్ షేక్ జమీర్, మొహిద్దిన్ మాస్టర్, షేక్ ఆరిఫా, సాధిక్ బేగ్, ఆరిఫా బేగ్, రేపల్లె పట్టణ తెలుగు యువత అధ్యక్షులు షేక్ నాగూర్, పంతాని సాయి కుమార్, దేవగిరి రవి, ముస్లిం పెద్దలు ముస్లిం యువత పాల్గొన్నారు.

## రూ.13 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు మెయిన్ రోడ్డు ను ఆధునికరించనున్నట్లు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా తెలిపారు.బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైల్వే గేటు వద్ద బాపట్ల..వెల్లటూరు రోడ్డు వద్ద నుండి వెల్లటూరు ఛానల్ వంతెన వరకు 140 మీటర్ల పొడవు గల రోడ్డును 13 లక్షలతో ఆధునికరించనున్నట్లు ఆయన తెలిపారు.సిమెంట్ రోడ్డు శిథిలావస్థకు మారడంతో ప్రయాణికులు మరియు ప్రజలు రాకపోకలకు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనందబాబు సూచనల మేర నిధులు మంజూరు కావడంతో రోడ్డును ఆధునికరించనున్నట్లు సాయిబాబా తెలిపారు. అదేవిధంగా రూ 75 లక్షల జలజీవన్ నిధులతో వాటర్ పైప్ లైన్ వేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ మేరకు అధికారులు రోడ్డును పరిశీలించి కొలతలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి ఈపూరి విజయబాబు, పంచాయతీరాజ్ ఏఈ రామచంద్రరావు, పంచాయతీ కార్యదర్శి బాదావత్ మాంజీ నాయక్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఎన్ శివకృష్ణ,టిడిపి నాయకులు డొక్కు శ్రీనివాసరావు,పప్పల కిరణ్,కుంచె వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత దూషణలే వైసిపి రాజకీయం: శివకృష్ణ



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి చంద్రబాబును దూషించిన వైసిపి నేత మాజీ మంత్రి అంబటి రాంబాబు అరెస్ట్ వైసీపీ నాయకులకు ఒక గుణపాఠంగా ఉండాలి అని క్లస్టర్ ఇంచార్జ్ ఉయ్యూరు శివకృష్ణ అన్నారు. మండలంలోని కనగాల గ్రామంలో ఆయన నివాసంలో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సభ్య సమాజం తలవంచే విధంగా ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న చంద్రబాబును మాటల్లో చెప్పలేని విధంగా దూషించిన అంబటి లాంటి బూతుల నేతను అరెస్టు చేస్తే తప్పు ఏముంది. అలాంటి నేతలను ఖండించాల్సింది జగన్మోహన్ రెడ్డి పరామర్శకు బయలుదేరి రావటం సిగ్గుచేటు అని ఆయన అన్నారు. అలాగే మరో నేత జోగి రమేష్ చంద్రబాబు లోకేష్ పై వ్యక్తిగత దూషణలు చేశాడు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకు పక్కా ప్రణాళికతో వైసీపీకి చెందిన నాయకులు వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక ఈ రకమైన దిగజారు వ్యక్తిగత దూషణలతో రాజకీయం మొదలుపెట్టారు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ ప్రెసిడెంట్ షేక్ పీర్ రహమద్, ఆరాధ్యుల శివప్రసాద్, కర్రీ వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## మంచి జీవనశైలితో క్యాన్సర్ నివారణ




నగరం, మేజర్‌న్యూస్: అనారోగ్యం కల్గించే చెడు అలవాట్లను విడనాడి మంచి జీవనశైలిని అలవర్చుకుంటే క్యాన్సర్‌ను నివారించవచ్చుని స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ అన్నారు. బుధవారం కళాశాలలో జూవాలజీ, ఎన్ఎ స్ఎస్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్కరికీ క్యాన్సర్‌పై అవగాహన పెంపొం దించి, నివారణను ప్రోత్సహిస్తూ, సకాలంలో చికిత్స ద్వారా ప్రపంచ మహమ్మారిని తరిమికొట్టవచ్చని పలువురు విద్యార్థులు సూచించారు. కార్యక్రమంలో జూవాలజీ శాఖాధిపతి డాక్టర్ కె. సురేష్‌బాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎంవి శివయ్య, సిహెచ్ సుధీర్, రాజ్యలక్ష్మి, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబటి కుటుంబాన్ని పరామర్శించిన కోన




బాపట్ల, మేజర్‌న్యూస్: మాజీ మంత్రి అంబటి రాంబాబు కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ ఉపసభాపతి కోన రఘుపతి ఇటీవల టిడిపి కార్యకర్తలు ఆయన ఇంటిపై అతనికి సంబంధించిన వాహనాలపై దాడి చేయడంతో ధ్వంసమైన నేపథ్యంలో అతని కుటుంబ సభ్యులను వైయస్సార్సీపి బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి పరామర్శించారు వారికి ధైర్యంగా ఉండాలన్నారు.




## వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో గంగవరం విద్యార్థుల ప్రతిభ

ఇంకొల్లు, మేజర్‌న్యూస్:16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని నా భారతదేశం-నాఓటు అంశంపై 6,7,8,9 తరగతులకు నిర్వహించిన పోటీలలో ఇంకొల్లుమండలం గంగవరం శ్రీ వలేటి కృష్ణయ్య ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభకనబరిచారు. ఈ సందర్భంగా తహశీల్దారు ఏ.వి.ఎస్ శ్రీనివాస్ విజేతలనుఅభినందించి బహుమతులు అందించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు ఓవజ్రాయుధం లాంటిదని, దీన్ని వినియోగించటం వలన కలిగే ప్రయోజనాలు,ఎన్నికల సంఘం ఏర్పాటు ముఖ్య ఉద్దేశ్యం, ఓటింగ్‌పై విద్యార్థలుకు అవగాహనకల్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయిని నార్నె సమత, సోషల్ టీచర్‌వి.విజయలక్ష్మిలు విజేతలను అభినందించారు.



## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

రేపల్లె, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో ఏ ఒక్కరు ఆర్థిక ఇబ్బందులతో ఆరోగ్యం కొరకు వైద్యశాల చుట్టూ తిరిగి ఆర్థికంగా ఇబ్బందులు పడకూడదని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆయన సోదరులు శివప్రసాద్ లు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు బాధితులకు అందించడంలో ముందుంటున్నారని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రేపల్లె రామాంజనేయులు అన్నారు బుధవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల పరిధిలోని సీఎం రిలీఫ్ ఫండ్ 30 లక్షల రూపాయల విలువచేసే చెక్కులను బాధితులకు అందజేశారు ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఎన్నికల సమయంలో ప్రతి కుటుంబానికి పెద్ద కొడుకు లాగ ఉంటానని ఇచ్చిన హామీ ప్రకారం ఏ కుటుంబంలో ఏ సమస్య వచ్చినా అనగాని సోదరులు ఆ సమస్యను పరిష్కరించే దిశగా అడుగులు వేస్తూ ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారని నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెడుతున్న మంత్రి అనగానికి మండల ప్రజానీకానికి తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.





## యుఐపి టీకాల పరిశీలన

లింగసముద్రం, మేజర్‌న్యూస్:మండల కేంద్రమైన లింగసముద్రంలోని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న యుఐపి టీకాల కార్యక్రమాన్ని మండల వైద్యాధికారి,కందుకూరు డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ పి.రమేష్ పరిశీలించారు.బుధవారం ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న యూనివర్సల్ ఇమ్యూనైజేషన్ ప్రోగ్రాం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ యుఐపి కింద 100 శాతం టీకాలను పూర్తిచేసే విధంగా వైద్య, పారా మెడికల్ సిబ్బంది పనిచేయాలన్నారు. వారికి పలు సూచనలు సలహాలు అందించారు.అనంతరం టీకాల రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ జి.శ్రీనివాసులు పాల్గొన్నారు

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి పట్టణంలో గురువారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు ఏఈ డి.ఏ సచ్చన్ కుమార్ తెలిపారు. ఉదయం 09 గంటల నుండి మధ్యాహ్నం 02 గంటల వరకు 11కెవి ఆటోనగర్ ఫీడర్ లైన్ మెయిం టెనెన్స్ ట్రీ కటింగ్ కారణంగా 11కె. వి లైన్ పరిధిలో ఉండే అద్దంకి రోడ్డులోని సంస్కృతి స్కూల్, ఝాన్సీ కాలేజీ, ఆటో నగర్, గంగవరం రోడ్డు, సందువారిపాలెం, ఎస్.సికాలనీ, చింతలపాలెం ఏరియాలకు విద్యుత్ సరఫరా నిలిపవేయబ డును. దర్శి వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖకు సహకరించగలరని ఎఈ సచ్చన్ కుమార్ కోరారు.

## నిమ్మలబావి ఆధునీకరణ పనులు ప్రారంభించిన చైర్మన్ పిచ్చయ్య



దర్శి, మేజర్‌న్యూస్: మున్సిపల్ పరిధిలోని 17వ వార్డులో కొన్ని ఏళ్లగా దర్శి ప్రజలకు దాహార్తిని అందిస్తున్న నిమ్మల బావి పూర్తిగా పాతబడి పోవడంతో మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య ఆధ్వర్యంలో నిమ్మల బావిని మరమ్మ త్తులు చేపించే సుందరీకరణ పనులను ప్రారంభించారు. త్వరలోనే పనులను పూర్తి చేసి దర్శి ప్రజలకు నిమ్మల భావినీటిని అందించే మార్గం చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో 17వవార్డు కౌన్సిలర్ వలి బాబు, వెంగళరావు, ఏఈ శ్రీనివాస్, ప్రత్తిపాటి అంజి, దినకర్, శ్రీను పాల్గొన్నారు.

## చిత్రపటాల బహుకరణ

బల్లికురవ, మేజర్‌న్యూస్:స్థానిక వెలుగు కార్యాలయానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఇంధనశాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్ల చిత్రపటాలను మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు దూళిపాళ్ల హనుమంత రావు బహుమతిగా అందజేశారు.బుధవారం జరిగిన మండల మహిళా సమాఖ్య సమావేశంలో ఆయన ఈ చిత్ర పటాలను అధ్యక్షురాలు రమాదేవికి అందజేశారు. కార్యక్రమంలో ఏపిఎం రాజారావు, సీసీలు పేరయ్య, డేవిడ్, వికలాంగుల సమాఖ్యఅధ్యక్షులు దమ్ము అంజయ్య,సిబ్బంది పాల్గొన్నారు.



# కల్తీ నెయ్యి పాపం వైకాపాదే: జనసేన నరేంద్ర



లింగసముద్రం, మేజర్ న్యూస్: తిరుమల లడ్డూ ప్రసాదం కోసం వైసీపీ హయాంలో నెయ్యి సరఫరా కాంట్రాక్ట్ లో తీవ్ర అవినీతి, అధర్మ చర్యలు చోటు చేసుకున్నాయని జనసేన పార్టీ కందుకూరు నియో జకవర్గం ఐటీ కోఆర్డినేటర్ బింకం నరేంద్ర అన్నారు.అసలు ఆవులు గానీ, డెయిరీ వ్యాపారంగానీ లేని కంపెనీలకు ఆవు నెయ్యి సరఫరా కాంట్రాక్ట్ కట్టబెట్టారని విమర్శిం చారు. ఆ సంస్థలకు కనీసం పాలు సేకరించే వ్యాపారం కూడా లేదని, ఇందుకోసం నిబంధనలను అడ్డగోలుగా మార్చేసి ఆవు పాలు పెరుగు వెన్న లేకుండానే 60 లక్షల కిలోల నెయ్యి ఏ విధంగా సరఫరా చేశారని ప్రశ్నించారు. కెమికల్స్‌తో తయారు చేసిన ద్రవ్యాన్నే నెయ్యిగా సరఫరా చేశారు తప్ప నెయ్యి ఎక్కడ లేదన్నారు.మోనో గ్లిజరైట్స్, లాక్టిక్ యాసిడ్, బీటా కెరోటిన్, ఎసిటిక్ యాసిడ్,పామ్ కెర్నల్ ఆయిల్ లాంటివి వాడి ఆ సింథటిక్ నెయ్యి సిట్ చెప్పినా కూడా వైసిపి బుకాయి స్తుందన్నారు. జంతు కొవ్వులతో తయారైన రసాయనాలు అందులో ఉన్నాయి. ఇన్ని వాస్తవాలు ఉన్నా వైసీపీ ఇంకా బుకాయింపు మాటలతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తుందన్నారు. ఇప్పుడు వైసీపీ వాళ్ళు దొంగే దొంగ అన్నట్లు ప్రవర్తిస్తున్నారు.

# ఉపాధి హామీ సమీక్ష సమావేశం



పొన్నలూరు, మేజర్‌న్యూస్: మండలంలో ఉపాధి హామీ సిబ్బందికి రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా ఎంపీడీవో మాట్లాడుతూ మెటీరియల్ పేమెంట్ కింద పని చేస్తున్న రైతులు క్యాటిల్ షెల్టర్లు పనులను మరియు పశువుల నీటి తొట్టెలు, ఇంకుడు గుంతలు, పండ్ల తోటల రైతులకు చేయవలసిన పేమెంట్ గురించి మరియు రాబోయే 20 రోజులలో పని జరిగిన ప్రతి పనికి మెటీరియల్ షీట్ జనరేషన్ చేసి పేమెంట్ చేయాలని సూచించారు. అంతేకాకుండా అన్ని గ్రామ పంచాయతీలలో ఇతర పనులకు పోకుండా ఉండే వారికి ఉపాధి పనులు కల్పించాలని ఎంపీడీవో సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ మీటింగ్ కి ఏపీవో, ఈసీ, టిఏ మరియు ఎఫ్ఏలు హాజరైనారు.

# చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి: ఎస్సై




చీమకుర్తి, మేజర్‌న్యూస్: మహిళలు వారి చట్టాలు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని చీమకుర్తి ఎస్ఐ యు. వి.కృష్ణయ్య పేర్కొన్నారు. బుధవారం చీమకుర్తి పట్టణంలోని వెలుగు కార్యాలయంలో మహిళల భద్రత రక్షణచట్టాలు, శక్తి యాప్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వెలుగు ఏపిఎం రాజ్యలక్ష్మి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్సై కృష్ణయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆకతాయిలు ఎవరైనా మహిళలను, బాలికలను వేధిస్తే పోలీసులకు తెలియ జేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపిఎం రాజ్యలక్ష్మి, మండలంలోని వి.ఓ.ఏ.,లు., కమ్యూనిటీ కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## 12న కార్మిక కర్షక సమ్మెను జయప్రదం చేయాలి: కంకణాల



ఒంగోలు, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం అనుస రిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో వ్యవసాయ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు విజ్ఞప్తి చేశారు. బుధవారం ప్రజాసంఘాల కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఫిబ్రవరిన 12 జరిగే సార్వత్రిక సమ్మెకు సంబం ధించిన కరపత్రాలను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ కార్మిక వర్గం స్వాతంత్రానికి పూర్వం నుండి అనేక పోరాటాలు త్యాగాల ద్వారా 29 చట్టాలను సాధించుకున్నదని తెలిపారు. మోడీ ప్రభుత్వం అమానుషంగా ఆ చట్టాలను నిర్వీర్యం చేసి 4 కోడ్లుగా కుదించిందని తెలిపారు. దానికి అనుగుణంగా రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం 8గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కె.జి మస్తాన్, గుమ్మా బాలనాగయ్య, వెల్లంపల్లి ఆంజనేయులు, కంకణాల వెంకటేశ్వర్లు, తన్నీరు సుజాత, వి. మోజెస్, కొమ్మాల పాటి మాల్యాద్రి, ఉబ్బ వెంకటేశ్వర్లు, బడుగు జనార్ధన్, తురక ఏడుకొండలు, జి.రాములు పాల్గొన్నారు.

## నేడు వరసిద్ధి వినాయక స్వామి ఆలయ వార్షికోత్సవం



బల్లికురవ, మేజర్ న్యూస్: మండల కేంద్రమైన బల్లికురవలో వేంచేసియున్న వరసిద్ధి వినాయక స్వామి ఆలయ రెండవ వార్షిక మహోత్సవం గురువారం నిర్వహించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ తెలియ జేసింది. ఈ సందర్భంగా బ్రాహ్మి ముహూర్త సమయం నుండి స్వామివారికి ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. స్వామి వారి అభిషేకాలు,పూజల అనంతరం,అన్నసంతర్పణ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. సాయంత్రం వేళ కోలాట ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కొనసాగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని, స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని విజ్ఞప్తి చేశారు.

## చట్టాలపై అవగాహన అవసరం: ఎస్సై




వెలిగండ్ల,మేజర్‌న్యూస్:స్థానిక వెలుగు కార్యాలయంలో బుధవారం స్థానిక వెలిగండ్ల ఎస్సై కృష్ణ పావని నూతన క్రిమినల్ చట్టాలపై వీఆర్ఏ డాక్రా గ్రూప్ సభ్యులకు అవగాహన కల్పించారు ఎస్సీ ఎస్టీ గృహహింస వరకట్నం ఫోక్స్ తదితర చట్టాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మహిళలు క్రిమినల్ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జీవరత్నం సీసీలు పాల్గొన్నారు.

## విజయవంతంగా శంకర వైద్యశాల మెడికల్ క్యాంపు



సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని పుట్ట వారి పాలెంలో పెదకాకాని శంకర నేత్ర వైద్యశాల సౌజ న్యంతో స్థానిక సర్పంచ్ సన్నెబోయిన గురుయాదవ్ ఆధ్వ ర్యంలో మెడికల్ క్యాంపు విజయవంతంగా నిర్వహించారు శంకర నేత్ర వైద్యశాల బృందంతో పాటు స్థానిక పిహెచ్సి వైద్యులు ఎల్లారెడ్డి పాల్గొని రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు సుమారు 200 మంది రోగులను పరీక్షించినట్లు అవసరమైన వారికి త్వరలోనే శు క్లాలకు శస్త్ర చికిత్స నిర్వహించనున్నట్టు గురు యాదవ్ తెలిపారు.

# ప్రభుత్వ లక్ష్యాలను అధిగమించాలి: ఎంపిడిఓ



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో ఉమ్మడి కుటుంబసర్వే,నూరుశాతం ఇంటిపన్ను వసూల్, ఇతర సర్వేలను సిబ్బంది సకాలంలో పూర్తిచేసి నిర్దేశిత లక్ష్యాలను అధిగమించాలని యంపీడిఓ ఎల్.బ్రహ్మయ్య సచివాలయ సిబ్బందికి సూచించారు. బుధవారం మండ లంలోని కోవిలంపాడులో సచివాలయ సిబ్బంది నిర్వహి స్తున్న ఉమ్మడి కుటుంబసర్వే, ఇంటిపన్ను వసూలును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను త్వరితగతిన పూర్తిచేసి నూరుశాతం సాధించి మండలానికి మంచిపేరు తీసుకు రావాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్యాలయం ప్రాంగణంలో ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే వేగేశన


బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో బాపట్ల నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ - సీవీఏపీ (పీ-4) కార్యాలయంలో బుధవారం ప్రజా దర్బార్ (గ్రీవెన్స్ కార్యక్రమశీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రజల వద్ద నుండి పిర్యాదులు,వినతులు స్వీకరించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు.



## విద్యార్థులకు బహుమతులు అందజేసిన కలెక్టర్

సూర్యప్రతినిధి, బాపట్ల

ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన, క్విజ్ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ బహుమతులు అందజేశారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని పీజీఆర్ఎస్ హాల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డాక్టర్ విజయమ్మ, డీసీహెచ్ఎస్ డాక్టర్ పద్మావతి, ఎన్టీఆర్ ఆరోగ్యసేవ కోఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణ్ పాల్గొన్నారు.



## అభివృద్ధే మా లక్ష్యం: పువ్వాడి జయమ్మ

పామూరు, మేజర్‌న్యూస్: అభివృద్ధే మా లక్ష్యం గ్రామంలో ప్రతి అవసరాన్ని గుర్తించి దశలవారీగా పనులు చేపడుతున్నాం అని వీరభద్రాపురం సర్పంచ్ పువ్వాడి జయమ్మ అన్నారు. కనిగిరి ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నిధులతో గ్రామంలోని శ్రీ గంగా భవాని దేవస్థానం వద్ద సిమెంట్ రోడ్డు నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన నిర్వహి ంచారు.దేవస్థానం పరిసర ప్రాంతంలో గత కొంత కాలంగా రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతుండటంతో స్థానికుల అవసరాలను గుర్తించి ఈ రోడ్డు పనులను చేపట్టడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. శంకుస్థాపన అనంతరం సర్పంచ్ పువ్వాడి జయమ్మ మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సహకారంతో మండలంలోని వీరభద్రాపురంలో అభివృద్ధి పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయన్నారు. గంగా భవాని దేవస్థానం వద్ద ఈ సిమెంట్ రోడ్డు పూర్తయితే భక్తులకు, గ్రామస్తులకు ఎంతో సౌకర్యం కలుగుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు ప్రముఖ బిల్డర్ పువ్వాడి వెంకటేశ్వర్లు, టిడిపి మండల నాయకులు పువ్వాడి రామారావు, టిడిపి బూత్ ఇంచార్జ్ గొడుగులూరి కిరణ్, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు పూనాటి వెంకటేశ్వర్లు,పూనాటి భాస్కర్,పోకా నాగమ్మ, కాంట్రాక్టర్ భాస్కర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రహదారుల రూపకల్పనకు కృషి: ఎమ్మెల్యే వేగేశన



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గంలోని తీర ప్రాంత గ్రామాలకు మహర్దశ కలిగింది. శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు సూచన మేరకు ప్రధాన రహదారులకు నిధులు కేటాయించారు. కర్లపాలెం మండలం పేరలి గ్రామం నుండి తుమ్మలపల్లి వయా పెర్లమ్మ ఆలయ వరకు రహదారి నిర్మాణానికి రెండు కోట్ల రూపాయల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే నరేంద్ర వర్ బుధవారం వెల్లడించారు. కొన్ని దశాబ్దాలుగా ప్రజలు పడుతున్న ఆందోళన పై స్పందించిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు చేసిన కృషి ఫలితంగా ఒక చక్కటి రహదారికి మార్గం సుగమం అయింది. బాపట్ల మండలం పూండ్ల రహదారి నుండి మర్రిపూడి మాలపల్లి వరకు 81 ఒక్క లక్షల రూపాయలతో రహదారి నిర్మించనున్నారు. నిధులను మంజూరు చేయటంలో సహకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ కృతజ్ఞతలు తెలిపారు. బాపట్ల నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో రహదారుల నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గతంలో అనేక రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన విషయాన్ని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ గుర్తు చేశారు. తిరిగి మరో రెండు రోడ్లకు నిధులు మంజూరు అయ్యాయని వెల్లడించారు. నియోజకవర్గంలో దశాబ్దాల తరబడి అమలుకు నోచుకొని రహదారులకు యుద్ధ ప్రాతిపదికపై చర్యలు తీసుకొని అందమైన రహదారులకు రూపకల్పన చేస్తామని చెప్పారు. మరికొన్ని రోడ్ల నిర్మాణానికి ఇప్పటికే ప్రతిపాదనలు చేసి ఉన్నామని వెల్లడించారు. త్వరలోనే ఆయా నిధులు మంజూరు అవుతాయని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ చెప్పారు. గుంతలు లేని రహదారులు నిర్మించాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా తీర ప్రాంత గ్రామాల్లో అనేక రహదారుల పరిస్థితిపై నిర్మాణాత్మకమైన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో రహదారులను కలిపే అనుసంధాన రోడ్ల విషయంలో ప్రత్యేక దృష్టి సారించామని వెల్లడించారు. బాపట్ల నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా రోడ్ల నిర్మాణానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు వెల్లడించారు .

# సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు



వేమూరు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వేమూరు నియోజకవర్గానికి చెందిన నలుగురికి వైద్య సహాయం రూ 10,60,036 లు వేమూరు నియోజకవర్గానికి చెందిన నలుగురు బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అత్యవసర వైద్య సహాయం మంజూరు చేయబడింది. అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న ఈ బాధితుల వైద్య ఖర్చుల నిమిత్తం అవసరమైన బిల్లులు,వేమూరు నియోజకవర్గ శాసనసభ్యులు మరియు మాజీ మంత్రి వర్యులు నక్కా ఆనంద బాబు రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ కార్యాలయానికి పంపించబడినవి. సీఎం ఆర్ఎఫ్ కార్యాలయం లెటర్ ఆఫ్ క్రెడిట్ రూపంలో క్రింది విధంగా ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసింది. ఈపురులంక గ్రామం,కొల్లూరు మండలం నలాడి దేవిడ్ రాజు కు రూ 4,08,072 లు,ఆలపాడు గ్రామం, చుండూరు మండలం ఆర్ వెంకటేశ్వరరావు కు రూ 2,01,460 లు అమృతలూరు గ్రామం, అమృతలూరు మండలం కొమేర దోర్కా కుమారి కి రూ 3,50,000 లు అమృతలూరు గ్రామం,అమృతలూరు మండలం దేవరకొండ మంగమ్మ కు రూ1,00,504 లు మొత్తం మంజూరైన వైద్య సహాయం రూ 10,60,036 లు మంజూరైన ఎల్ఓసి పత్రాలను బాధిత కుటుంబ సభ్యులకు అందజేసిన ఎమ్మెల్యే,ప్రభుత్వం ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,అత్యవసర వైద్య పరిస్థితుల్లో ప్రజలు ప్రభుత్వ పథకాలను పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రజల ఆరోగ్య భద్రతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

# దాతలు ముందుకు రావడం అభినందనీయం: కలెక్టర్

సూర్యప్రతినిధి, బాపట్ల



బాపట్ల జిల్లాలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'బాపట్ల సేవా సేతు'కార్యక్రమానికి ప్రజలు, వివిధ సంఘాలు, ఉద్యోగుల నుంచి లభిస్తున్న స్పందన అభినందనీయమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని న్యూ వీసీ హాల్‌లో నిర్వహించినసమావేశంలో ప్రభుత్వ వైద్యులు, ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు, వైద్యులు, చీరాల, రేపల్లే, బాపట్ల ఐ.ఎం.ఏ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతుల కల్పనకు దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.'బాపట్ల సేవా సేతు' (bapatla.EL91.com) వెబ్‌సైట్‌లో ప్రభుత్వ ఆసుపత్రులకు అవసరమైన మౌలిక వసతుల వివరాలు పొందుపరిచినట్లు తెలిపారు. దాతలు వెబ్‌సైట్ ద్వారా అవసరాలను తెలుసుకొని నేరుగా ఆన్‌లైన్ ద్వారా సహాయం చేయవచ్చని, లేదా సంబంధిత అధికారులకు నేరుగా అందించవచ్చని చెప్పారు. అందిన వస్తువుల బిల్లులు, వివరాలు, ఉపయోగంలో ఉన్న స్థితి తదితర సమాచారం మొత్తం వెబ్‌సైట్‌లో అప్‌డేట్ చేయడం జరుగుతుందని, దాతల సహకారం పూర్తిగా పారదర్శకంగా ప్రదర్శించబడుతుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా చీరాల ఐఎంఏ బ్రాంచ్ వారు ప్రింటర్‌ను డొనేట్ చేయగా, చీరాల ఐకాన్ ఆసుపత్రికి చెందిన డాక్టర్ కొండల్ రావు సంక్షేమ హాస్టళ్లలోని విద్యార్థులకు దుప్పట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డాక్టర్ విజయమ్మ, డీసీహెచ్ఎస్ డాక్టర్ పద్మావతి, ఎన్టీఆర్ ఆరోగ్యసేవ కోఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ ఆన్స్‌లో జెఎన్‌టీయూకే పవర్‌లిఫ్టింగ్ టోర్నమెంట్ ముగింపు



వేటపాలెం, మేజర్‌న్యూస్ : స్థానిక సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో జె.ఎన్.టి.యు కాకినాడ ఆధ్వర్యంలో నిర్వహించిన పవర్‌లిఫ్టింగ్ (పురుషులు, మహిళలు), బెస్ట్ ఫిజిక్ (మెన్) ఇంటర్ కాలేజ్ టోర్నమెంట్ మరియు యునివర్సిటీ టీం సెలక్షన్స్ విజయవంతంగా ముగిసినట్లు కళాశాల కార్యదర్శి వనమా రామకృష్ణా రావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణ రావు తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. జగదీష్ బాబు మాట్లాడుతూ శారీరక ఆరోగ్యంపై కృషి చేస్తే మానసిక ఆరోగ్యం కూడా దృఢంగా ఉంటుందన్నారు. జె.ఎన్.టి.యు కాకినాడ పరిధిలోని 25 కళాశాలల నుంచి 175 మంది విద్యార్థులు ఈ ఇంటర్ కాలేజ్ టోర్నమెంట్‌లో పాల్గొన్నారని తెలిపారు.టోర్నమెంట్‌లో పాల్గొన్న విద్యార్థులకు వసతి, భోజన సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు కళాశాల వ్యాయామ ఉపాధ్యాయులు, జె.ఎన్.టి.యు కే స్పోర్ట్స్ కౌన్సిల్ సభ్యులు అన్నం శ్రీనివాస రావు తెలిపారు. జె.ఎన్.టి.యు కే స్పోర్ట్స్ కౌన్సిల్ నుంచి డాక్టర్ శ్యాం కుమార్ పరిశీలకులుగా హాజరైనట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా వివిధ కేటగిరీలలో గెలుపొందిన అభ్యర్థులను ప్రకటించారు. మహిళల 57 కేజీల విభాగంలో యం. కావ్య (పేస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఒంగోలు), 69 కేజీల విభాగంలో యం. తేజశ్విని (ఆర్.వి. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, చేబ్రోలు), 84 కేజీల విభాగంలో పి. వందన (ఎస్.వి.ఇ.సి ఉమెన్స్ ఇంజినీరింగ్ కాలేజ్, భీమవరం), బి. శృజన (ఐడియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ) యునివర్సిటీ టీంకు ఎంపికయ్యారు. పురుషుల 83 కేజీల విభాగంలో పి. వివేక్ (డాక్టర్ ఆర్ అండ్ డి ఆర్.హెచ్.ఎస్.ఎం.కె కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ, కంచికచర్ల), పి. భార్గవ రామ్ (ప్రియదర్శిని ఇంజినీరింగ్ కాలేజ్, చింతలపూడి) యునివర్సిటీ టీంకు ఎంపికైనట్లు తెలిపారు.ఈ ముగింపు కార్యక్రమంలో డాక్టర్ సి. సుబ్బారావు (డైరెక్టర్ అక్రిడిటేషన్స్), వనమా దోర నాగ సాయినాద్ (డైరెక్టర్ అడ్మినిస్ట్రేషన్), వివిధ విభాగాధి పతులు, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పవన్‌కళ్యాణ్‌పై విమర్శలు అర్ధరహితం: ఇక్కుర్తి చక్రపాణి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కల్తీ నెయ్యి విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేయడం అర్థరహితమని యాజలి కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయ చైర్మన్,జనసేన పార్టీ నాయకులు ఇక్కుర్తి చక్రపాణి అన్నారు. వైసీపీ వాళ్ళు అధికారంలో ఉండి ఘోరాలు చేశారు. ఆ తరవాత అధికారంలోకి వచ్చింది కూటమి ప్రభుత్వం.మా పాలనలో పరిశీలన చేయగానే వాస్తవాలు బయటపడ్డాయి. వాటిని చూసి చలించిపోయి శ్రీ వేంకటేశ్వర స్వామిని వేడుకొంటూ గత పాలకులు చేసిన తప్పిదాలను మన్నించమని 2024 సెప్టెంబర్, అక్టోబర్ మసాల్లో ప్రాయశ్చిత్త దీక్ష చేశారు. ఆ దీక్షను కూడా వైసీపీ వాళ్ళు తప్పుబడుతున్నారు. వైసీపీ పాలనలో సకల శాఖ మంత్రిగా ఉన్న సజ్జల రామకృష్ణా రెడ్డి ఇప్పుడు - కల్తీ సహజమే అని కామెంట్ చేస్తున్నారు. అంటే వీళ్ళకి ప్రజల మీదా, చట్టం మీదా, ధర్మం మీదా కనీసం గౌరవం, బాధ్యత లేవని చక్రపాణి విమర్శించారు.

# ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ ర్యాలీ

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ఒంగోలులో క్యాన్సర్ అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి. వెంకటేశ్వర్లు, ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ భగీరథి, డాక్టర్ నాగార్జున, రాష్ట్ర అధికారిక ఎన్సిడి డబల్ హెచ్ఓ కన్సల్టెంట్ డాక్టర్ సురేష్‌లు పాల్గొన్నారు. వైద్యాధికారులు నర్సింగ్ స్టాఫ్ జనరల్ పబ్లిక్ సహకారంతో జిజిహెచ్ ఒంగోలులో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో అశ్విని డిగ్రీ కాలేజ్ నాగార్జున డిగ్రీ కాలేజ్, ఏకేవీకే కాలేజ్



నందు కాలేజ్ నందు విద్యార్థులకు క్యాన్సర్‌పై అవగాహన ఎర్లీ డిటెక్షన్ ప్రాధాన్యతను నోటి క్యాన్సర్ దృష్టి క్యాన్సర్ సర్వైకల్ క్యాన్సర్ గురించి అవగాహన కలిగించి పోటీ పరీక్షలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నోటిలో తెల్ల పొక్కులు, ఎర్ర పొక్కులు దీర్ఘకాలిక అల్సర్స్ పొగా, మద్యం సేవించే వారిలో ఇటువంటి లక్షణాలు ఉంటే అది క్యాన్సర్ లక్షణంగా చెప్పవచ్చు అని తెలిపారు. రొమ్ములో గడ్డలు గాని రక్తం కారణం పావులు మొదలైన లక్షణాలు ఉన్నాయెడల రొమ్ము క్యాన్సర్ కావచ్చు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్లు వైద్యాధికారులు, అనిల్ అంజిరెడ్డి, రాజేష్‌లు పాల్గొన్నారు.



## ఫుడ్ కోర్టు ప్రారంభం

ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: ఒంగోలు నగరానికి చెందిన మెప్మా స్వయం సహాయక సంఘం సభ్యురాలు సింగిరెడ్డి షణ్ముఖ బ్యాంకు లింకేజీ రుణం సహాయంతో స్థానిక లాయర్‌పేట రైతుబజార్ వద్ద నూతనంగా నెలకొల్పిన లైవ్‌లీహుడ్ యూనిట్ 'వి ధాత్రి ఫుడ్‌కోర్టు'ను మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ ఆనంద్ సత్యపాల్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ మాట్లాడుతూ వన్ ఫ్యామిలి-వన్ వ్యవస్థాపకురాలు అనే కార్యక్రమంలో భాగంగా లైవ్‌లీహుడ్ సెంటర్‌లను బ్యాంకుల చేయూతతో స్వయం సహాయక సంఘాల సభ్యులు ఏర్పాటు చేయడానికి ప్రోత్సాహాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. నగరంలో ఇంకా ఇలాంటి సెంటర్‌లు స్వయం సహాయక సంఘాల సభ్యులు ద్వారా ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ నిర్వాహకులు సింగిరెడ్డి షణ్ముఖ, మెప్మా సిటి మిషన్ మేనేజర్ డి సంతోష్ కుమార్, మెప్మా రిసోర్సు పర్సన్‌లు, కమ్యూనిటి ఆర్గనైజర్లు పాల్గొన్నారు.

## 7న తెలుగు రాష్ట్రాల స్థాయి ఎడ్ల పోటీలు

తర్లుపాడు, మేజర్‌న్యూస్:శ్రీరుక్మిణి సత్యభామసమేతశ్రీ వేణుగోపాల స్వామిబ్రహ్మోత్సవాల సందర్భంగా మార్కాపురంనియోజకవర్గ శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాలస్థాయిలో ఒంగోలు జాతి వృషభ రాజముల బల ప్రదర్శన పోటీలుమండల కేంద్రమైన తర్లుపాడు గ్రామంలో ఈనెల 7న జరుపబడతాయని కమిటీ కార్యనిర్వాహకుడు కోలగట్ల కాశీశ్వరరెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. గెలుపొందిన ఎడ్లజతలకు మొదటి బహుమతి రూ.70వేలు, రెండవ బహుమతి రూ.50వేలు, మూడవ బహుమతి రూ40వేలు, నాల్గవ బహుమతి 30వేల రూపాయలు, ఐదవ బహుమతి 20వేల రూపాయలు, ఆరవబహు మతి రూ.10వేలు, ఏడవ బహుమతి రూ.5వేలు సందర్భాన్ని బట్టి కన్సోలేషన్ బహుమతులు కలవు. పూర్తి వివరాలకు వెన్నా చిన్నసత్యనారాయణరెడ్డి 9440791698, కుందురు చిన్నకాశిరెడ్డి 9951251960లను సంప్రదించాలని కోరారు.

# లక్నోలో గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో డాక్టర్ ఏలూరి

**సూర్యప్రతినిధి, మార్కాపురం**

ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో సీఎం యోగి ఆదిత్య నాథ్ ఆధ్వర్యంలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, ఎసార్ఫీ ల్యాబొరేటరీస్ ఛైర్మన్, బీజేపీ మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫార్మా రంగంలో పెట్టుబడుల అవకాశాల గురించి చరించారు. సీఎంతో కలిసి లంచ్ మీటింగ్, పారిశ్రామికవేత్తలతో ఫోటో సెషన్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏలూరి మాట్లాడుతూ లక్నోలో జరిగిన పారిశ్రామిక సదస్సులో ఫార్మా, మెడికల్ డివైజస్ అభివృద్ధి, ఉపాధి సృష్టిపై విస్తృతంగా చర్చించినట్టు తెలిపారు. విజన్‌తో కూడిన పాలన, పరిశ్రమలకు అనుకూల విధానాలు,



మౌలిక వసతుల అభివృద్ధి ద్వారా ఉత్తరప్రదేశ్‌ను పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్ధు తున్న సీఎం యోగి నాయకత్వం నిజంగా ప్రశంసనీయమని కొనియాడారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశంలో పెద్దఎత్తున ఫార్మా అభివృద్ధి జరుగుతోందని దేశవ్యాప్తంగా ఔషధ ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని సాధించడమే లక్ష్యంగా దేశ వ్యాప్తంగా బల్క్ డ్రగ్ పార్కులు, ఫార్మా క్లస్టర్లు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. ఈ దిశలోనే సీఎం యోగి ఆదిత్యనాథ్ నాయకత్వంలో ఉత్తరప్రదేశ్‌లోని లలిత్‌పూర్‌లో 1,472 ఎకరాల్లో బల్క్ డ్రగ్ పార్క్ రూపుదిద్దుకుంటోందని ఏలూరి అన్నారు. ఈ పార్క్ ద్వారా దిగుమతులపై ఆధారాన్ని తగ్గించి, దేశీయఫార్మా పరిశ్రమను మరింత బలోపేతం జరుగుతోందని చెప్పారు. ప్లగ్-అండ్-ప్లే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, జీరో లిక్విడ్ డిశ్చార్జ్ వంటి ఆధునిక సదుపాయాలతో రూ.12,000 కోట్లకు పైగా పెట్టుబడులు, వేలాది ఉద్యోగ అవకాశాలు ఏర్పడనున్నాయన్నారు. దీని ద్వారా ఉత్తరప్రదేశ్ మాత్రమే కాదు, మొత్తం భారత్ ఫార్మా రంగంలో గ్లోబల్ లీడర్‌గా ఎదగడం ఖాయమన్నారు ఏలూరి రామచంద్రారెడ్డి.



## సచివాలయ ఉద్యోగ నూతన సంఘ నేతలతో వినుకొండ భేటీ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర సచివాలయ ఉద్యోగుల సంఘ నేతలుగా నూతనంగా ఎన్నికైన ఆంధ్రప్రదేశ్ సచివాలయ ఉద్యోగుల సంఘం నేతలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు కలిశారు. నూతన అధ్యక్షులు రామకృష్ణ, జనరల్ సెక్రెటరీ నాపా ప్రసాద్‌ని కలిసి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ చాంద్ భాషా, మహిళా విభాగం నాయకురాలు సుమిత్రా దేవి, జి.శ్రీనివాస్, కె.కోటేశ్వరరావు, దుర్గాదేవి, డి.రాజు, సీనియర్ నాయకులు కత్తి రమేష్, కోటగిరి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## 7న మండల సర్వసభ్య సమావేశం



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 7వ తేదీ శనివారం ఉదయం 11 గంటలకు మండల పరిషత్ అధ్యక్షురాలు రామన మహాలక్ష్మి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి రెడ్డి గారి గంగాధర్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమావేశానికి మండల స్థాయి అధికారులు శాఖల వారీగా పూర్తి సమాచారంతో హాజరు కావాలని తెలిపారు. ఈ సమావేశానికి జడ్పిటిసి సభ్యులు, పంచాయతీ సర్పంచులు, ఎంపీటీసీలు కో-ఆప్షన్ సభ్యులు హాజరుకావాలని తెలిపారు. సమావేశానికి గైర్హాజరైన అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# క్యాన్సర్‌పై అవగాహన పెరగాలి: డాక్టర్ రఘునందన్


ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రజల్లో క్యాన్సర్‌పై ప్రజల్లో అవగాహన పెరగాల్సిన అవసరం ఉందని, తద్వారా వ్యాధి నియంత్రణ మన చేతుల్లో ఉంటుందని హెచ్‌సిజీ ఎంఎన్‌ఆర్ క్యాన్సర్ సెంటర్ సీనియర్ కన్సల్టెంట్ రేడియేషన్ ఆంకాలజిస్టు ఆర్.వి రఘునందన్ పేర్కొన్నారు. అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా బుధవారం హెచ్‌సిజీ ఎంఎన్‌ఆర్





క్యాన్సర్ సెంటర్, లయన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు సిటిజన్స్ వారి సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని రంగారాయుడు చెరువు కట్టపై క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు. ఉచితంగా వైద్య శిబిరం నిర్వహించి వైద్య సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కన్సల్టెంట్ రేడియేషన్ ఆంకాలజిస్టు ఆర్.వి రఘునందన్, సర్జికల్ ఆంకాలజిస్టు డాక్టర్ ఆళ్ళ దీప్తి పాల్గొన్నారు. క్యాన్సర్‌పై ప్రజల్లో ఉన్న అపోహలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిపి, షుగర్, క్యాన్సర్ నిర్ధారక పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు పబ్బిశెట్టి రాజేష్, సెక్రటరీ ఎన్.ఆనంద్‌బాబు, ట్రెజరర్ ఎస్. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## పాసు పుస్తకాలు పంపిణీ చేసిన తహసీల్దార్

పంగులూరు, మేజర్ న్యూస్: రాజముద్రతో పంపిణీ చేస్తున్న పట్టాదార్ పాస్ పుస్తకాలలో ఆధార్, ఫోటోలు తప్పులుంటే వాటిని సరిచేసి ఇస్తామని తహసీల్దార్ పి.సింగారావు అన్నారు. మండలంలోని కస్యాపురం గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గ్రామంలో మొత్తం 463 ఖాతాలు ఉండగా ప్రస్తుతం 214 ఖాతాలకు పాస్ పుస్తకాలు వచ్చాయని ,వాటి మొత్తాన్ని పంపిణీ చేస్తామని అన్నారు. మిగిలినవి జాయింట్ ఎల్పిఎంలు, స్ప్లిట్టింగు చనిపోయిన రైతులు వారి వారసులు పార్టీషన్ రాసుకున్న తర్వాత బ్యాటిషన్ చేసి ఇస్తామన్నారు. అనంతరం పాస్ పుస్తకాలను రైతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దూళిపాళ్ల వెంకటరావు, గ్రామ రైతులు పాల్గొన్నారు.





## నూతన తహసీల్దారుగా నాయబ్ రసూల్

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండల నూతన తహసిల్దార్‌గా షేక్ నాయబ్ రసూల్ బాధ్యతలు చేపట్టారు. బుధవారం మధ్యాహ్నం మండల రెవెన్యూ కార్యాలయంలో కార్యాలయ సిబ్బంది ఆయనను పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. ఇప్పటివరకు ఒంగోలు రూరల్ కార్యాలయంలో తహసిల్దార్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తూ వర్క్ అడ్జస్ట్మెంట్ కన్నా కొత్తపట్నంకు రావడం జరిగిందన్నారు. ఈయన పదవీకాలం మూడు నెలలు ఉన్నదని ఏప్రిల్ 30న ఉద్యోగ విరమణ రావడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో మాట్లాడుతూ నియమ నిబంధనలను అనుసరించి మాత్రమే తమ పరిపాలన ఉంటుందన్నారు. ఎవరి ఒత్తిడికి తలవగ్గే ప్రసక్తే లేదన్నారు. ప్రజలకు ఎల్లవేళలా కార్యాలయంలో అందుబాటులో ఉంటామన్నారు.

# ప్రభుత్వ ఫలాలు ప్రజలకు చేరువ కావాలి

**మొదటి పేజీ తరువాయి** అనుబంధ శాఖలైన పశు సంవర్ధక, ఉద్యాన శాఖలు, సోషల్ వెల్ఫేర్, పబ్లిక్ హెల్త్, విద్య శాఖ, భూగర్భ, గనులు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగాల అధికారులు తమ శాఖలకు సంబంధించిన బడ్జెట్ కేటాయింపు, వినియోగంపై సమగ్రంగా వివరించగా, కమిటీ సభ్యులు బడ్జెట్ వినియోగంపై క్షుణ్ణంగా చర్చించారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా, మార్కాపురం జిల్లాల భౌగోళిక స్వరూపం, పారిశ్రామిక హబ్‌గా మారుటకు గల అవకాశాలు, పరిస్థితులు, అందు బాటులో ఉన్న వనరులు, పారిశ్రామిక అభివృద్ధిపై రూపొందించిన ప్రణాళికను జిల్లా కలెక్టర్ రాజాబాబు, కమిటీ సభ్యులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించగా, కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లాకలెక్టర్ పి.రాజాబాబు మాట్లాడుతూ జిల్లాలో శాఖల వారీగా ఎంత బడ్జెట్ విడుదలైంది. ఎంత మేర ఖర్చు జరిగింది అనే అంశాలపై సమగ్రంగా కమిటీ అధ్యయనం చేస్తుందన్నారు. జిల్లాలో ఏ పథకానికి ఎక్కువ డిమాండ్ ఉందో గుర్తించి, ఆ పథకానికి అధికంగా నిధులు విడుదల అయ్యేలా ఎస్టిమేట్స్ కమిటీ ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తుందని తెలిపారు. అనంతరం కమిటీ






చైర్మన్ వి.జోగేశ్వర రావు మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో బడ్జెట్ కేటాయింపులు, ఖర్చులపై సమగ్ర వివరాలతో పాటు ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా, మార్కాపురం జిల్లాల భౌగోళిక స్వరూపం, పారిశ్రామిక హబ్‌గా మారుటకు గల అవకాశాలు, పరిస్థితులు, అందుబాటులో ఉన్న వనరులు, పారిశ్రామిక అభివృద్ధిపై డాక్యుమెంట్ రూపకల్పనపై కలెక్టర్ రాజాబాబును ప్రత్యేకంగా అభినందిస్తూ, రాష్ట్రప్రభుత్వం పేదలఅభ్యున్నతికి, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు కేటాయిస్తున్న నిధులను సద్వినియోగం పరచడమే ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎస్టిమేట్స్ కమిటీ ప్రధానలక్ష్యమన్నారు. కమిటీ సభ్యులు మద్దిపాటి వెంకటరాజు మీడియాతో మాట్లాడుతూ ఈ రోజు జరిగిన సమావేశంలో ఉమ్మడి ప్రకాశం జిల్లాకు సంబంధించి 2019-20, 2020-21, 2021-22 ఆర్థికసంవత్సరాల్లో ప్రభుత్వం విడుదల చేసిన బడ్జెట్ కేటాయింపులు, ఖర్చుల వివరాలను ఆయాశాఖల వారీగా సమీక్షించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, డిఆర్డిఏ, డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్లు నారాయణ, జోసఫ్ కుమార్, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వెంకటేశ్వర రావు, ఉద్యానవన శాఖ అధికారి గోపి చంద్, విద్యా శాఖాధికారి రేణుక, మత్స్య, పశు సంవర్ధక శాఖ జేడీలు శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ కళాపరిషత్తు ప్రతిభా పరీక్షలో చందలూరు విద్యార్థికి బహుమతి

పంగులూరు, మేజర్‌న్యూస్: ఎన్టీఆర్ కళాపరిషత్ 27వ వార్షికోత్సవం సందర్భంగా ఉమ్మడి ప్రకాశం జిల్లాలో నిర్వహించిన ప్రతిభా పరీక్షలో చందలూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థికి బహుమతి లభించింది. కళాపరిషత్తు ప్రతిభ పరీక్షల్లో భాగంగా ప్రైవేటు, ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష నిర్వహించింది. ఈ పరీక్షలో పాల్గొన్న చందలూరు హై స్కూల్ విద్యార్థి కట్ట వంశీకృష్ణకు బహుమతి లభించింది. ఇందుకుగాను కళాపరిషత్తు ఆ విద్యార్థికి పదివేల రూపాయల నగదు బహుమతితో పాటు మెమొంటోని కూడా అందజేసింది. ఈ సందర్భంగా బుధవారం పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థి వంశీకృష్ణను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందలూరు గిరిజ, పిడి ప్రతిమ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాఠశాలకు ఎలక్ట్రికల్ బెల్ బహూకరణ



పంగులూరు, మేజర్‌న్యూస్: పంగులూరుజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆఫీస్ సపార్డినేట్ గా పనిచేస్తూ పదోన్నతి పై రికార్డ్ అసిస్టెంట్ గా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పావులూరుకు బదిలీ అయినా ఏజర్ల హేమలత హైస్కూల్కు ఫుల్లీ ఆటోమేటిక్ ఎలక్ట్రికల్ బెల్ ని సుమారు 4000 రూపాయలు ఖర్చుతో కొని పాఠశాలకు అందజేశారు. వీడ్కోలు సభలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమేపల్లి శ్రీనివాసరావు అందజేశారు.

## లారీ కంటైనర్ ఢీకొని మహిళ మృతి



కొరిశపాడు మేజర్‌న్యూస్: మండలంలోని మేదరమెట్ల గ్రామంలో సోమవారం ఉదయం కంటైనర్ లారీ ఢీకొని మహిళ మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది స్థానిక ఎస్సై షేక్ మహమ్మద్ రఫీ తెలిపిన సమాచారం మేరకు మేదరమెట్ల గ్రామానికి చెందిన గుండబొమ్మల భాగ్యలక్ష్మి ఉదయం 9 గంటల ప్రాంతంలో స్థానిక మార్కెట్ యార్డులో కూరగాయలు కొనుగోలు చేసి ఇంటికి వస్తుండగాఖజా12బ8128 నంబర్ గల లారీ కంటైనర్ అతివేగంగా వచ్చి భాగ్యలక్ష్మిని ఢీకొనగా అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై మహమ్మద్ రఫీ తెలిపారు కంటైనర్ డ్రైవర్ పుష్పాల రాంబాబు అతివేగం నిర్లక్ష్యంతో వాహనం నడపగా భాగ్యలక్ష్మి మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు

## ఫ్యామిలీ సర్వే వేగవంతం చేయాలి : ఎంపీడీవో



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం, మాధవరం సచివాలయంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న 'యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే', 'అక్షర - ఆంధ్ర' సర్వేల నిర్వహణను ఎంపీడీఓ పి.అజిత పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సర్వేలపై ప్రజలకు అవగాహన కల్పించి, ప్రతి ఒక్కరు సర్వేలో పాల్గొని వేగవంతంగా చేయాలి అని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామీణ విద్యార్థులకు దాతల సహకారం మరువలేనిది

**మొదటి పేజీ తరువాయి** చేసుకుంటూ, ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ఫలితాలు సాధించాలని విద్యార్థుల భుజాలు తడుతూ, వారిని ఉత్సాహపరుస్తూ పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా కొమ్మినేనివారి పాలెం జిల్లా పరిషత్ పాఠశాలలో 105 మంది విద్యార్థులకు, వల్లాపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో 71 మంది విద్యార్థులకు, అంబడిపూడి జిల్లా పరిషత్ పాఠశాలలో 124 మంది విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు అందజేశారు. మొత్తం కలిపి నేడు 300 సైకిళ్లు పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు ఎలాంటి అడ్డంకులు లేకుండా విద్యను అభ్యసించాలన్నదే తన ధ్యేయమని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును బలోపేతం చేసే దిశగా, ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అవిరల కృషి






సల్పుతున్నారని, ఎందరి సహకారం అందుకుంటున్న గ్రామీణ ప్రాంత విద్యార్థులు తమ ప్రతిభ పాటవాలతో తమ గ్రామాలకు తమ తల్లిదండ్రులకు తద్వారా ఆంధ్ర రాష్ట్రానికి పేరు తెచ్చే విధంగా తమ ప్రతిభను చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి మలినీడి గోవిందరావు, ఏఎంసి వైస్ చైర్మన్ దేవినేని నరేంద్ర, మామిళ్ళపల్లి ప్రవీణ్, ఆళ్ల చంద్రమౌళి, తాసిల్దార్ రవి నాయక్, ఎంపీడీవో కుసుమకుమారి, సంతమాగులూరు, సీఐ కాకు మాను వెంకట్రావు, మార్టూరు సిఐ శేషగిరిరావు, ఎస్సై యామినేని నాగరాజు, చింతల రామారావు, చింతల సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేయాలి

**మొదటి పేజీ తరువాయి** అభివృద్ధి లోకి వస్తుందన్నారు. 'స్వర్ణ బాపట్ల' పేరుతో వెబ్‌సైట్‌ను రూపకల్పన చేస్తున్నామని తెలిపారు." వివరాలను తర్వాత ప్రకటిస్తామన్నారు. రహదారుల నిర్మాణం, మరమ్మతులు పూర్తయితే ప్రజా రవాణా మెరుగుపడుతుందని కలెక్టర్ చెప్పారు. వ్యవసాయ, ఆక్వా ఉత్పత్తుల ఎగుమతులు, దిగుమతులకు రవాణా సౌకర్యం మరింత మెరుగుపడుతుందన్నారు. తద్వారా ఆర్థిక వనరులు అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ విషయాలను పరిగణనలోకి తీసుకుని ఆర్అండ్‌బి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. నూతన రహదారుల నిర్మాణం, మరమ్మతు పనులు వేగంగా చేపట్టాలన్నారు. ముఖ్యంగా తీర ప్రాంతాలను అనుసంధానిస్తూ నిర్మిస్తున్న రహదారులు, మరమ్మతులు చేస్తున్న వాటిని త్వరగా పూర్తి చేయాలన్నారు. గుంతల రహిత రహదారుల నిర్మాణం లక్ష్యంతో పనులు ముందుకు సాగాలన్నారు. సాస్కి పథకం కింద జీవో నెంబర్ 531తో జిల్లాకు మంజూరైన పనులు త్వరగా పూర్తిచేయాలని తెలిపారు. రూ.2కోట్లతో బాపట్ల-పెద ఒదిపాడు రహదారిని, రూ.రెండు కోట్లతో బాపట్ల-చీరాల రహదారిని, రూ.1.50 కోట్లతో తెనాలి-చందోలు రహదారిని, రూ.5.30 కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. రూ.4.33 కోట్లతో కర్లపాలెం-గణపవరం, గణపవరం-పెద్దపులుగువారిపాలెం రహదారులను అభివృద్ధి చేస్తున్నామన్నారు. రూ.5కోట్లతో మాచవరం-అల్లూరు, రూ.కోటితో తెనాలి-చందోలు, రూ.మూడు కోట్లతో చందోలు-నిజాంపట్నం, రూ.నాలుగు కోట్లతో బ్రాహ్మణకోడూరు-భట్టిప్రోలు, రూ.2.50 కోట్లతో కుడిపూడి-గోవాడ, రూ.మూడు కోట్లతో బాపట్ల-పర్చూరు, రూ.2.20 కోట్లతో బాపట్ల-పాండురంగాపురం, రూ.2.20 కోట్లతో కంకటపాలెం-మురుకొండపాడు రహదారులను అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. అలాగే వాల్తేరు-జువ్వలపాలెం, రహదారులను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆర్అండ్‌బి అధికారులు డీఈలు నళిని, అరుణకుమారి, రాజేష్, కలెక్టరేట్ ఏవో మల్లికార్జునరావు పాల్గొన్నారు.



## వికసిత్ భారత్ పనులు చేపట్టాలి:ఎంపీడీవో

పంగులూరు, మేజర్ న్యూస్: మండలంలో వికసిత్ భారత్ పనులను గుర్తించి చేపట్టాల్సిన అవసరం ఉందని ఎంపీడీవో స్వరూపరాన్ని అన్నారు. బుధవారం పంగులూరు మండలంలోని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ సిబ్బంది మరియు ఫీల్డ్ అసిస్టెంట్లతో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.స్వరూపరాణి అధ్యక్షతన సమీక్షా సమావేశము నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో ముఖ్యంగా ఉపాధి హామీ పథకంలో చేపడుతున్నటువంటి పనుల్లో 2018-19 ఆర్థిక సంవత్సరం నుండి 2025-26 అనగా ఈ ఆర్థిక సంవత్సరం వరకు ఉన్నటువంటిపనులు పూర్తి చేయవలసిందిగా ,రాబోయే రోజుల్లో ఏప్రిల్ 2026 నుండి వికసితభారత్ యొక్క పనులను గుర్తించి చేపట్టవలసిన అవసరం ఉన్నందున ఈ యొక్క పనులను పూర్తి చేయవలసిందిగా సిబ్బందిని ఆదేశించారు. ఈ సమావేశం లో ఫీల్డ్ అసిస్టెంట్లు అందరికీ ఉపాధి హామీ పనులు చేపట్టాలని ఆదేశించారు. అయితే గతంలో చేసిన పనులు అనగా ఈ సంవత్సరంలో మొదలుపెట్టిన పనులు మాత్రమే పని పెట్టడానికి అవకాశం ఉన్నందువల్ల ఆ పనులు అవకాశం ఉంటే పని చేయించమని చెప్పారు. ఉల్లాస్ కార్యక్రమమునకు సంబంధించి వయోజనులు ఎవరైతే చదువు రాని వాళ్ళు ఉన్నారో వాళ్ళందరి జాబితాను సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్ దగ్గర

# స్వదేశీ దర్శన్ పర్యాటకం అభివృద్ధితో స్వర్ణ బాపట్ల: కలెక్టర్

సూర్యప్రతినిధి, బాపట్ల

స్వదేశీ దర్శన్ పర్యాటకం అభివృద్ధితో స్వర్ణ బాపట్లగా రూపుదిద్దుకోనుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి తెలిపారు. స్వదేశీ దర్శన్ పర్యాటక రంగం అభివృద్ధిపై అనుబంధ శాఖల అధికారులతో బుధవారం స్థానిక కలెక్టరేట్ నుంచి హైబ్రిడ్ మోడ్ లో ఆయన సమావేశం నిర్వహించారు. పర్యాటక రంగం అభివృద్ధి పనులలో వేగం పెంచాలని సంబంధిత అధికారులు, గుత్తేదారులను కలెక్టర్ ఆదేశించారు. పర్యాటక రంగం ప్రాజెక్టులు పూర్తిస్థాయిలో వినియోగంలో తెస్తే బాపట్ల అభివృద్ధి బాటలో పయనిస్తుందన్నారు. సూర్యలంక వద్ద ఏర్పాటు చేస్తున్న స్వదేశీ దర్శన్ అభివృద్ధి పనులు వేగం పుంజుకోవాలన్నారు. హౌస్ బోట్ నిర్మాణం



త్వరగా పూర్తి చేస్తే పర్యాటకుల సంఖ్య మరింత పెరుగుతుందన్నారు. అభివృద్ధి పనులలో జాప్యం ఉండరాదన్నారు. అభివృద్ధి పనులను పరిశీలించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాపట్ల జిల్లాకు వచ్చే అవకాశం ఉందన్నారు. జిల్లా అభివృద్ధికి నా వంతుగా ఏం పని చేస్తున్నానని అధికారులు పునరాలోచించు కోవాలన్నారు. నాణ్యతతో పనులు జరగాలని, అధికారులంతా సమన్వయంతో విధులు నిర్వహిస్తే మంచి ఫలితాలు ఉంటాయన్నారు. ఇంటిగ్రేటెడ్ ఆక్వా పార్కు నిర్మాణం పది నెలల్లో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆక్వా పార్కు ద్వారా పర్యాటక ప్రాంత మరింత ఉపందుకుంటుందన్నారు. గుత్తేదారులు బాధ్యతతో పనిచేయాలన్నారు. జిల్లా అభివృద్ధికి ఈ ప్రాంతం కీలకం కానుందన్నారు. పనుల పురోగతిపై క్షుణ్ణంగా ఆయన సమీక్షించారు. ఈ సమావేశంలో మత్స్య శాఖ డిడి గాలి దేముడు, కలెక్టరేట్ ఏవో మల్లికార్జునరావు, అనుబంధ శాఖల అధికారులు, గుత్తేదారులు తదితరులు పాల్గొన్నారు.



## హాస్పిటల్ అభివృద్ధిపై అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమీక్ష

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: సంతనూతలపాడు లోని సూధనగుంట ఆదిలక్ష్మి మెమోరియల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు బుధవారం మెడికల్ ఆఫీసర్ బి.సుధామణి అధ్యక్షతన అధికారులు, ప్రజా ప్రతినిధులతో ప్రభుత్వ హాస్పిటల్ అభ్యున్నతపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో డి.సురేష్ బాబు, ఎంపీపీ బుడంగుంట విజయ, జడ్పిటిసి. దుంపా రమణమ్మ, సంతనూతలపాడు సర్పంచ్ దర్శి నాగమణి, వైస్ ఎంపీపీ. తన్నీరు రాగమ్మ లతో హాస్పిటల్ అభివృద్ధిపై చర్చించారు. మొదట అధికారులు, ప్రజాప్రతినిధులు, ఓపిని, ల్యాబ్, వార్డును, మందులు పంపిణీ కేంద్రాలను పరిశీలించి హాస్పిటల్ అభివృద్ధిపై పలు రంగాలపై వారు చర్చించారు. ఈ సమావేశంలో వైద్యులు నాగరాజు, సిహెచ్ఓ సిహెచ్. మాధవరావు, హెచ్.ఎస్. బి.కృష్ణ, హెల్త్ ఇన్స్పెక్టర్ ఎన్.కృష్ణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బాల వివాహ్ విముక్త్ భారత్, బాల్య వివాహాల రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనే లక్ష్యంతో నల్సా చేపట్టిన అవగాహన ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గుడ్ హెల్ప్ ఫౌండేషన్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం సహకారంతో వెలిగండ్ల ఐసిడిఎస్ కార్యాలయం నందు అంగన్వాడీ కార్యకర్తలకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వెలిగండ్ల మండల విద్యాధికారి2 రామిరెడ్డి మాట్లాడుతూ బాల్య వివాహాలు పిల్లల



భవిష్యత్తును నాశనం చేయడమే కాకుండా వారి ఆరోగ్యం, విద్య, సామాజిక అభివృద్ధిపై తీవ్ర ప్రభావం చూపుతాయని తెలిపారు. బాల్య వివాహ రహిత మార్కాపురం జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్ వైజర్లు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన చట్టాలపై డ్వాక్రా గ్రూపు సభ్యులకు అవగాహన

టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక వెలుగు కార్యాలయంలో బుధవారం ఏపిఎం బుర్రా సుబ్బారావు అధ్యక్షతన సిబ్బందికి డ్వాక్రా సభ్యులకు సైబర్ క్రైమ్, రోడ్డు ప్రమాదాలు, మాదకద్రవ్యాలు, మహిళలు, విద్యార్థులపై జరుగుతున్న నేరాలపై, నూతన చట్టంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్సై వి.నాగమల్లేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని డ్వాక్రా గ్రూపు సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నూతనంగా ఏర్పడిన చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. నేరములకు సంబంధించిన శిక్షలు గురించి అవగాహన కలిగి ఉండి తోటి వ్యక్తులకు కొత్త వ్యక్తులకు చట్టాలపై అవగాహన కలిగి ఉండి ప్రమాదాలను తప్పించుకోవాలని తెలిపారు. అలాగే ఫేక్ కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని,



బ్యాంకు సిబ్బందిని చెప్పి ఫోన్ చేసి ఓటీపీలు అడిగే వారి పట్ల జాగ్రత్త వహించాలని తెలిపారు. మహిళలు, విద్యార్థులు పని మీద బయటకు వచ్చిన సమయంలో వారి సమాచారం ఇంట్లోనే వ్యక్తులకు తెలియపరచాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ విధిగా ఎలిఫెంట్ ధరించి ప్రయాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీలు నాటారు వెంకట్రావు, కసుకుర్తి శ్రీను, కవిత, కోటేశ్వరి, ద్రాక్షాయిణి, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.



## గ్రూపు 2 విజేతకు ఘన సన్మానం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఇటీవల ప్రకటించిన ఏపిపిఎస్సీ గ్రూపు2లో ఉత్తమ ప్రతిభ కనబరచి అటవీ బీటు అధికారిగా పనిచేస్తూ డిప్యూటీ తహశీల్దార్ ఉద్యోగం సంపాదించిన మండలంలోని అంబవరం గ్రామానికి చెందిన చెవుల నవీన్ యాదవ్‌ను బుధవారం అంబవరం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో ఉండి ఏపీపీఎస్సీలో మంచిప్రతిభ కనబరచిన నవీన్ యాదవ్ ను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకుని రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీత చెవుల నవీన్ యాదవ్, ప్రధానోపాధ్యాయుడు యస్.యం.షరీఫ్, సర్పంచ్ కొండయ్య, మాజీ సర్పంచ్ జి.వి.రామరాజు, సిబ్బంది, గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కదిరి బాబురావు కళాశాల విద్యార్థులకు అభినందనలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఉద్యాన విశ్వవిద్యాలయం అధ్వర్యంలో కడపజిల్లా పులివెందుల అరటి పరిశోధన స్థానము గురించి నల్లపురెడ్డిపల్లె గ్రామంలో జరిగిన ఉద్యానవన కళాశాల విద్యార్థులు అభ్యసన అనుభవం సందర్భంగా జరిగిన రైతుసదస్సులో కదిరిబాబురావు ఉద్యాన కళాశాల విద్యార్థుల ప్రతిభను అధికారులు అభినందించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉద్యానవన పంటలకు సంభందించి విద్యార్థులు రైతులకు చేసిన సూచనలు సలహాలు బాగున్నట్లు విద్యార్థులు మంచి ఉన్నతస్థాయిలో రాణించాలని




తెలిపి విద్యార్థుల అభ్యసన అనుభవం ప్రయోగాలపై హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో అధికారులు, కళాశాల డీన్ డాక్టర్ పి.వీరన్నగౌడ్, కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు అఖిల్,భరత్, విద్యార్థులు పాల్గొన్నారు.

## టిడిపి సీనియర్ నాయకులు యర్రాకుల శ్రీనివాసరావు మృతి

చీరల, మేజర్‌న్యూస్: చీరాల మండలం బోయినవారి పాలెం కీ చెందిన టీడీపీ సీనియర్ నాయకులు యర్రాకుల శ్రీనివాసరావు బుధవారం ఆకాల మరణం చెందారు. టీడీపీ నియోజకవర్గ అధికారప్రతినిధి మద్దులూరి మహేంద్ర నాథ్



బోయినవారి పాలెం లోని ఆయన నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. శ్రీనివాసరావు మృతి పట్ల ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు టీడీపీ పార్టీ కోసం చేసిన సేవలను ఆయన కొనియాడారు.



## రామయ్య మృతదేహానికి కృష్ణకిశోర్ నివాళి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మార్కాపురం జిల్లా గిద్దలూరు మండలం ముండ్లపాడు గ్రామంలో ఉంటున్న ముప్పురి రామయ్య (67) అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల కృష్ణ కిశోర్ రెడ్డి వారి నివాసం వద్దకు వెళ్లి పూల మాల వేసి నివాళులు అర్పించారు. వీరితో పాటు రాచర్ల మండల పార్టీ అధ్యక్షుడు కటిక యోగానంద్, కడియం శేషగిరి, లంకా నరసింహా రావు, కౌన్సిలర్ లొక్కు రమేష్, పగిడి రమణ, వీరనారాయణ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## మూడేళ్ల బాలుడి మృతి

కారంచేడు, మేజర్‌న్యూస్: కారంచేడు మండలం నందిగుంట పాలెంలో బుధవారం విషాదం చోటుచేసుకుంది. నందిగుంటపాలెం కు చెందిన పల్లపోతుల రాంబాబు, సువార్త దంపతులకు ఓ కుమార్తె కుమారుడు ఉన్నారు. అయితే ఉదయం స్థానిక అంగన్వాడీ స్కూల్ కీ వెళ్లిన కుమారుడు రోహిత్ (3) స్కూల్ నుండి ఇంటికీ వచ్చి స్పృహ తప్పి పడిపోయాడు. హుటా హుటిన బాలుడిని చీరాల ప్రభుత్వ ఆసుపత్రికీ



తరలిస్తుండగా మృతి చెందాడు. అయితే బాలుడు తండ్రి రాంబాబు కారంచేడు పిఎస్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో బాలుడి ఎడమ కాలుకి రెండు గాట్లు ఉండటంతో ఏదైనా విషపురుగు కుట్టిందా లేక ఏమి జరిగింది అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



## విద్యార్థులకు ఉచిత కళ్ల అద్దాలు పంపిణీ

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం జిల్లా పరిషత్ పాఠశాల నందు 13 మంది బాలలరు బాలికలకు సొసైటీ చైర్మన్ వి.సుబ్బయ్య చేతుల మీదుగా ఉచిత కళ్ల అద్దాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ వి.సుబ్బయ్య మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థిని విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి అద్దాలు ఉచితంగా అందజేయడం ఒక గొప్ప కార్యక్రమం ప్రతి ఒక్క విద్యార్థి భవిష్యత్తులో బాగా చదువుకొని మంచి ఉద్యోగాలు పొందాలని ఆయన విద్యార్థులకు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వై.ఎస్.ఆర్ కే.ప్రసాదు (కన్నయ్య మాస్టర్) గంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, హెచ్ఈఓ చంద్రశేఖర్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## నూతన చట్టాలపై అవగాహన ఉండాలి: ఎస్సై

తాళ్లూరు, మేజర్‌న్యూస్: స్థానిక వెలుగు కార్యాలయంలో నూతన క్రిమినల్ చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై సింగం శెట్టి మల్లికార్జున రావు నూతన క్రిమినల్ చట్టాలపై వీఓఏలు, వివోలకు అవగాహన కల్పించడం జరిగింది. తర్వాత ర్యాలీ నిర్వహించారు. మూడు కూడలి రోడ్లో బ్యాంకు సెంటర్లో ప్రజలకు కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం దేవరాజ్, అధ్యక్షురాలు ఎం.సుజాత, సెక్రటరీ లీల, సీసీలు మోహన్ రావు, కోటేష్ బాబు, ఎంఎస్‌ఓబి వివిఏలు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల

# ఒంగోలు- కర్నూలు విస్తరణకు గ్రీన్‌సిగ్నల్

సూర్యప్రతినిధి, ఒంగోలు

ఏపీలో మరో హైవేను నాలుగు లైన్లుగా విస్తరించాలని నిర్ణయించారు. ఒంగోలు నుంచి కర్నూలుకు వెళ్లే ఈ రోడ్డు విస్తరణ కోసం డీపీఆర్ రెడీ చేసి ప్రభుత్వానికి పంపారు. గ్రీన్ సిగ్నల్ వచ్చిన వెంటనే ఈ రోడ్డు విస్తరణ పనులు మొదలు పెట్టనున్నారు. శ్రీశైలం వెళ్లేవారికి ఈ రోడ్డు కీలకమైనది.. చాలా కాలంగా ఈ రోడ్డు విస్తరించాలనే డిమాండ్.. కూటమి ప్రభుత్వం పీపీపీ విధానంలో ఈ రోడ్డును విస్తరించాలని నిర్ణయించింది. ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా హైవేలతో పాటుగా మిగిలిన రోడ్లపై కూడా ఫోకస్ పెట్టింది. రాష్ట్రవ్యాప్తంగా కీలకమైన రోడ్లకు మరమ్మతులు చేయడంతో పాటుగా మరికొన్ని రోడ్లను విస్తరించాలని నిర్ణయం తీసుకుంది. తాజాగా ప్రకాశం జిల్లాలో కీలకమైన రోడ్డును విస్తరించాలని నిర్ణయం తీసుకుంది.. ఈ మేరకు డీపీఆర్ రెడీ చేసింది.. పీపీపీ విధానంలో ఈ రోడ్డును విస్తరించనున్నారు. ఎంతోకాలంగా ప్రకాశం జిల్లా కేంద్రమైన ఒంగోలు టు కర్నూలు రోడ్డును విస్తరించాలనే ప్రతిపాదన ఉంది.. కానీ ఆ దిశగా అడుగులు పడలేదు. కూటమి ప్రభుత్వం పీపీపీ విధానంలో విస్తరణకు సిద్ధమైంది. పీపీపీ విధానంలో ఒంగోలు- కర్నూలు రోడ్డును.. ఒంగోలు నుంచి




బేస్తవారపేట వరకు నాలుగు వరుసలుగా విస్తరిస్తారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి డీపీఆర్ కూడా సిద్ధమైంది. మొత్తం రూ.611 కోట్లతో 109 కిలోమీటర్ల రోడ్డును విస్తరణ చేపట్టనున్నారు. ఈ రోడ్డుకు సంబంధించిన డీపీఆర్ రెడీ చేసి ప్రభుత్వానికి కూడా సమర్పించినట్లు తెలుస్తోంది. ఈ రోడ్డు విస్తరణకు సంబంధించి అవసరమైన చోట భూసేకరణ చేయాలని ప్రతిపాదించారట.. ఈ మేరకు భూసేకరణ కోసం రూ.227 కోట్లు అవసరమవుతాయని అంచనా వేశారు. త్వరలోనే దీనిపై క్లారిటీ రానుంది. ఒంగోలు టు కర్నూలు హైవే చాలా కీలకమైనది.. రాయలసీమ జిల్లాలకు వెళ్లే వారికి ప్రధాన రహదారి. ప్రతి రోజూ వేలాది వాహనాలు ఈ రోడ్డు మీదుగా వెళతాయి. అందుకే ఈ రోడ్డును కూడా నేషనల్ హైవే జాబితాల్లో చేర్చి నాలుగు వరుసలుగా విస్తరించాలనే డిమాండ్ ఎన్నో ఏళ్ల నుంచి వినిపిస్తోంది. కూటమి ప్రభుత్వం ఒంగోలు నుంచి బేస్తవారిపేట వరకు నాలుగు వరుసలుగా విస్తరించేందుకు డీపీఆర్ సిద్ధం చేయాలని ఓ ప్రైవేట్ సంస్థకు బాధ్యత అప్పగించింది. ఈ మేరకు అన్ని అంశాలను పరిశీలించిన త్వాత డీపీఆర్ తయారు చేసి ప్రభుత్వానికి పంపించారు.. అక్కడి నుంచి గ్రీన్ సిగ్నల్ రాగానే రోడ్డు పనులకు టెండర్లు పిలిచే అవకాశం ఉంది అంటున్నారు. ఒంగోలు-కర్నూలు రోడ్డు శ్రీశైలంతో పాటుగా సంద్యాల, కర్నూలు వైపు వెళ్లేవారికి కీలకమైనది. పశ్చిమ ప్రకాశంలోని గిద్దలూరు, మార్కాపురం, యర్రగొండ పాలెం, కనిగిరి వెళ్లాలన్నా ఇటువైపు వెళతారు. ప్రకాశం జిల్లా నుంచి శ్రీశైలం వెళ్లేవారు ఇటువైపు నుంచే వెళతారు. అలాగే చీమకుర్తి నుంచి గ్రానైట్‌ను తరలించేందుకు కూడా ఈ రోడ్డు ముఖ్యం. అయితే ఈ రోడ్డు ఇరుకుగా ఉండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.. ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడం లేదు. ఒంగోలు నుంచి బేస్తవారిపేట వరకు నాలుగు లైన్లుగా విస్తరిస్తే ఎంతో ఉపయోగంగా ఉంటుంది అంటున్నారు. మొత్తం మీద ఎన్నో ఏళ్లుగా కలగా మిగిలిన ఒంగోలు-కర్నూలు రోడ్డు విస్తరణ దిశగా అడుగులు వేస్తున్నారు.

### ప్రయాణ కాలం తగ్గింపు- భద్రతకు ప్రాధాన్యం

నాలుగు లైన్ల హైవే నిర్మాణంతో ప్రస్తుతం ఉన్న ట్రాఫిక్ సమస్యలు తగ్గి, ప్రమాదాల సంఖ్య తగ్గే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఆధునిక డిజైన్‌తో కూడిన ఈ రహదారిలో మెరుగైన డ్రైనేజ్, సర్వీస్ రోడ్లు, బస్ బేలు, జంక్షన్ల అభివృద్ధి వంటి అంశాలు ఉండనున్నాయి.

### వాణిజ్య-వ్యవసాయ రంగాలకు ఊతం

ఈ హైవే విస్తరణతో ప్రకాశం, నల్లమల, కర్నూలు ప్రాంతాల వ్యవసాయ ఉత్పత్తులు మార్కెట్లకు వేగంగా చేరనున్నాయి. అలాగే పారిశ్రామిక సరుకు రవాణాకు కూడా ఈ మార్గం కీలకంగా మారి, ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది.





## తిరునాళ్ల ఏర్పాట్ల సమీక్షలో గొట్టిపాటి లక్ష్మీ

దర్శి, మేజర్‌న్యూస్: కోటప్పకొండలో ఈనెల 15న మహాశివరాత్రి తిరునాల మహోత్సవం జరగనుంది. మహా శివరాత్రి రోజున కోటప్పకొండ తిరునాళ్ల సందర్భంగా బుధవారం పల్నాడు జిల్లా కోటప్పకొండ లో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి, ప్రకాశం జిల్లా ఇన్చార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, పల్నాడు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్, ప్రభుత్వ చీఫ్ విప్ జీవి వినుకొండ ఎమ్మెల్యే ఆంజనేయులు, పత్తిపాటి పుల్లారావుతో కలిసి త్రికోటేశ్వర స్వామి వారిని దర్శించుకుని తదుపరి సమీక్ష సమావేశంలో దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పాల్గొన్నారు. అధికారులతో జరిగిన సమీక్ష సమావేశంలో తిరునాళ్లకు తరలివచ్చే వేలాది మంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ నియంత్రణ, తాగునీరు, వైద్య సేవలు, విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణను పక్కాగా అమలు చేయాలని భక్తుల భద్రత, సౌకర్యాలే ప్రభుత్వ ప్రథమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు: ఎస్పీ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ వి. హర్ష వర్ధన్ రాజు అన్నారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో గుండా వెళ్లే ఏడు జాతీయ రహదారులపై రోడ్డు భద్రతను మరింత పటిష్టం చేయడానికి ప్రత్యేకంగా రోడ్డు సేఫ్టీ టీమ్స్ ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. జాతీయ రహదారుల వారీగా ఏర్పాటు చేసిన టీమ్స్ వివరాలు ఈ విధంగా ఉన్నాయని చెప్పారు. ఎన్‌హెచ్-16: 8 టీమ్స్, ఎన్‌హెచ్-216: 2 టీమ్స్, ఎన్‌హెచ్-544జి: 8 టీమ్స్, ఎన్ హెచ్-565: 8 టీమ్స్, ఎన్‌హెచ్-765: 2 టీమ్స్, ఎన్‌హెచ్-340జీ: 1 టీమ్, ఎన్‌హెచ్-167బి : 5 టీమ్స్. ఈ రోడ్డు సేఫ్టీ టీమ్స్‌లో పోలీసులు, ఎన్‌హెచ్



ఏఐ, 1033 సిబ్బంది, టోల్ ప్లాజా సిబ్బంది, ఆర్టీఏ అధికారులు, అలాగే మెడికల్, హెల్త్ డిపార్ట్మెంట్ (108 సేవలు)కు సంబంధించిన అధికారులు సభ్యులుగా ఉంటారని తెలిపారు. జాతీయ రహదారులపై ఉన్న టోల్ ప్లాజాలు, బస్సులు, లారీలు నిలిపే రెస్ట్ ఏరియాలు, ఎమర్జెన్సీ పార్కింగ్ ప్రదేశాలు, అనధికార పార్కింగ్ ప్రాంతాలు, బ్లాక్ స్పాట్స్, సర్వీస్ రోడ్డుల నుండి ప్రధాన రహదారికి కలిసే ప్రాంతాలు, అలాగే స్ట్రైట్‌గా 5 కిలోమీటర్ వరకు ఉన్న రోడ్డుపై అతివేగ నియంత్రణ కోసం తీసుకోవాల్సిన చర్యలపై హైవేపై ఉన్న హోటళ్లు, దాబాల వద్ద తప్పని సరిగా ఏర్పాటు చేయాల్సిన వాటి గురించి ఎస్పీ అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. ఆయా ప్రదేశాలలో సీసీ కెమెరాలు, పబ్లిక్ అడ్రెస్సింగ్ సిస్టమ్, కాన్వెక్స్ మిర్రర్లు, తగినంత లైటింగ్, రంబుల్ స్ట్రిప్స్ (లైన్స్), సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సర్వీస్ రోడ్డుల నుండి ప్రధాన రహదారికి కలిసే ప్రాంతాల్లో ఇసుక డ్రమ్ములు, స్పీడ్ బ్రేకర్లు, ఇల్యూమినేషన్ ఏర్పాటు చేసి, ప్రమాదాలకు అవకాశం లేకుండా తక్షణమే అవసరమైన అన్ని భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాలను పూర్తిగా నియంత్రించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ దేవప్రభాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

## తెరమీదకు కొత్తపట్నం రోడ్డు విస్తరణ అంశం

ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: నగరంలోని పలు రోడ్ల విస్తరణ పనులు వేగంగా జరుగుతున్న క్రమంలో కొత్తపట్నం రోడ్డు విస్తరణకు ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయి. ఈపాటికే ట్రంకు రోడ్డును 80 అడుగులుగా చేయాలని కౌన్సిల్‌లో ఆమోదం లభించడంతో కసరత్తు ప్రారంభమైంది. మస్తాన్ దర్గా సెంటర్ నుంచి కొత్తపట్నం బస్టాండ్ సెంటర్ వరకు ఉన్న రోడ్డును కూడా విస్తరించాలని అధికారులు సిద్ధమవుతు న్నారు. ప్రస్తుతం కొన్ని చోట్ల 30 అడుగులు కొన్ని చోట్ల 33 అడుగులు మాత్రమే ఉన్న కొత్తపట్నం రోడ్డును 80 అడుగులుగా విస్తరించాలని గతంలో జరిగిన కౌన్సిల్ మీటింగ్‌లో ఆమోదానికి పెట్టగా ఈ అంశంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం కావడంతో వాయిదా పడింది. తిరిగి అదే అంశాన్ని అధికారులు మరో సారి తెరమీదకు తీసుకువచ్చారు. ఈనెల 10న జరిగే కార్పొరేషన్ కౌన్సిల్‌లో మరోసారి కొత్తపట్నం రోడ్డును 80 అడుగులుగా విస్తరించే అంశాన్ని అ జెండాలో చేర్చారు. ఈఅంశంపై 10వతేది సమావేశంలో చర్చ జరగనుంది. రోడ్డు విస్తరణ అంశం కౌన్సిల్ ఆమోదం మేరకు ముందుకు వెళ్లనుంది. అదే విధంగా 10న జరిగే కౌన్సిల్ సమావేశంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆమోదం కోరుతూ అజెండాలో పొందుపరిచారు. కార్పొరేషన్ కౌన్సిల్ సభ్యుల పదవీకాలం వచ్చే నెల 18తో ముగియనుంది. దీంతో ఈనెల 10న జరిగే కౌన్సిల్ సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది. దాదాపు 130 అంశాలతో అజెండాను రూపొందించి కౌన్సిల్ సమావేశంలో సభ్యుల ఆమోదం కోసం ఉంచినట్లు సమాచారం.

## ఒంగోలు రూరల్ సిఐగా శేషగిరిరావు బాధ్యతలు
### సిఐ శ్రీకాంత్‌బాబుపై వేటు

ఒంగోలు క్రైం, మేజర్‌న్యూస్: ఒంగోలు రూరల్ సీఐ శ్రీకాంత్‌బాబుపై బదిలీ వేటు పడింది. ఆయనను వీఆర్ కు పంపిస్తూ గుంటూరు రేంజ్ ఐజి సర్వశ్రేష్ట త్రిపాఠీ ఉత్తర్వులు జారీ చేశారు. రేంజ్ వీఆర్‌లో ఉన్న శేషగిరిరావు రూరల్ సిఐగా నియమించారు. ఆయన బుధవారం ఉదయం ఒంగోలు రూరల్ సిఐగా బాధ్యతలు స్వీకరించారు. శేషగిరిరావు గతంలో తాడేపల్లి, మంగళగిరి రూరల్ సీఐగా పనిచేశారు. ఆ సమయంలో రౌడీషీటర్లకు తమదైన శైలిలో కౌన్సెలింగ్ ఇచ్చినట్లు చెబుతున్నారు.




## కె.వి.పాలెం పంచాయతీ సెక్రటరీ సస్పెండ్
### పన్నుల వసూళ్లలో నిర్లక్ష్యంపై కలెక్టర్ ఆదేశాలు

చీమకుర్తి, మేజరన్యూస్: పన్ను వసూళ్లలో నిర్లక్ష్యం వహించినందుకు కె.వి.పాలెం పంచాయతీ సెక్రటరీ శ్యాంకుమార్‌ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ఆదేశాలు జారీ చేశారు. కె.వి పాలెం పంచాయితీ సెక్రెటరీగా విధులు నిర్వర్తిస్తున్న శ్యాంకుమార్ ఫిబ్రవరి నాటికి 50 శాతానికి పైగా పన్నులు వసూలు చేయాల్సి ఉండగా, 10 శాతం మాత్రమే వసూలు చేయటం, డిమాండ్ కలెక్షన్ బాలన్స్ (డి.సి.బి) రిపోర్ట్‌ను ఆన్‌లైన్‌లో కలెక్టర్ పరిశీలించడం, ముందస్తు అనుమతి లేకుండా గైర్హాజరు కావడంపై సస్పెండ్ చేసినట్లు కలెక్టర్ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వచ్చాయని ఇ.ఓ.పిఆర్‌డి కె.శ్రీధర్‌రావు తెలిపారు.

## ఏపి విత్తన ధ్రువీకరణ సంస్థ డైరెక్టర్‌గా మాలంపాటి బాధ్యతల స్వీకరణ

కారంచేడు, మేజర్‌న్యూస్: కారంచేడు మండలం స్వర్ణ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాలంపాటి సత్యనారాయణ బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తన ధ్రువీకరణ సంస్థ డైరెక్టర్‌గా అధికారికంగా బాధ్యతలు చేపట్టారు.గత నెల 31వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం మాలంపాటి సత్యనారాయణను ఏపి విత్తన ధ్రువీకరణ సంస్థ డైరెక్టర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఆ ఉత్తర్వుల మేరకు నేడు ఆయన బాధ్యతలు



స్వీకరించారు. ఈ సందర్భంగా మాలంపాటి సత్యనారాయణ మాట్లాడుతూ, అన్నదాతల అభ్యున్నతే తన ధ్యేయమని, రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించేందుకు అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని సంస్థ పనితీరును మరింత బలోపేతం చేస్తానని పేర్కొన్నారు. తనకు రాష్ట్రస్థాయి కీలక బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, అలాగే తనపై విశ్వాసం ఉంచిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకి మాలంపాటి సత్యనారాయణ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# దేవపల్లి రోడ్డు అభివృద్ధికి నిధులు మంజూరు

పర్చూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న ఏపీ గ్రామీణ రహదారుల బలోపేత ప్రాజెక్ట్ ఫేజ్ఒకటి కింద పర్చూరు శాసనసభ్యులు ఏలూరు సాంబశివరావు కృషితో ఏళ్ల తరబడి అభి వృద్ధికి నోచుకోని దేవరపల్లి రహదారి అభివృద్ధికి. 1.76 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ రాజ్ & గ్రామీణా భివృద్ధి శాఖ ద్వారా పీఆర్ జీవో ఆర్టి నెంబర్ 64 ని విడుదల చేసింది. పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పని సరిగా పాటించాలని, పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఎమ్మెల్యే ఏలూరి అధికారులను ఆదేశించారు. దేవరపల్లి



రహదారి అభివృద్ధి తో గ్రామానికి రవాణా సౌకర్యాలు మేరుగు పడ్డతాయని వ్యవసాయ ఉత్పత్తుల తరలింపు సు లభమవు తుందని, విద్యార్థుల ప్రయాణ కష్టాలు తీరనున్నా యని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు.

**ఎమ్మెల్యే ఏలూరికి గ్రామస్తులు కృతజ్ఞతలు....**

దేవరపల్లి రహదారికి నిధులు మంజూరు కావడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ, ఈ అభివృద్ధికి కారణమైన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. "మాటలకే పరిమితం కాకుండా పనుల్లో చూపుతున్న నాయకుడు" అంటూ ఎమ్మెల్యే ఏలూరిని గ్రామస్తులు కొనియాడారు.



## దేవినూతలలో పొలం పిలుస్తుంది

చీరాల, మేజర్‌న్యూస్: పొలం పిలుస్తుంది కార్యక్రమం చీరాల మండలం దేవినూతల గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా పీ. నిర్మలాదేవి మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులను ూ్రాఖీ= పోర్టల్‌లో రిజిస్టర్ అవ్వడంద్వారా ప్రభుత్వ పథకాల కోసం అర్హత పొందాలని సూచించారు. ప్రతి రైతు తమ పంటను క్రాప్‌లో నమోదు చేయడం అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ూజుూ జి. రామారావు, రైతులు మంచాల తారక రామారావు, వెంకటేశ్వర రెడ్డిపాల్గొన్నారు.



## విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు అలవరచుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మస్తాన్‌వలి కోరారు. ఇంకొల్లు డి.ఎన్.టి కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో స్వయం పాలనపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠ శాల విద్యార్థులే నిర్వహణ బాధ్యతలను నిర్వహించారు. జిల్లా విద్యాశాఖాధికారిగా పి. రూపిత, మండల విద్యాశా ఖాధికారిగా వి. వినీల, పాఠశాల ప్రధానోపాధ్యాయినిగా పి. శైలజ, ఉపాధ్యాయులుగా పి. షనుక్ ప్రియ, ఎం. వెంకటేశ్వరి, వి. విజయశేఖర్, దివ్యశ్రీ, లోకేష్, ప్రవీణ్‌లు వ్యవహరించారు. కార్యక్రమంలో పాఠశాల ఎస్.ఎం.సి ఛైర్మన్ పి. శైలజ, పాఠశాల ఉపాధ్యాయులు జి. శ్రీనివాసరావు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం



కారంచేడు, మేజర్‌న్యూస్: కారంచేడు మండల వ్యాప్తంగా ప్రప ంచ క్యాన్సర్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన కారంచేడు పిహెచ్సి వైద్యశాల ఆధ్వర్యంలో ఏఎ న్ఎంలు సిబ్బంది గ్రామంలో ర్యాలీ నిర్వహించి క్యాన్సర్ నివారణకు తీసుకో వలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. మండలంలోని కొడవలివారిపాలెం జడ్పీ హైస్కూల్ నందు ప్రధానోపాధ్యాయులు ఉమా మహేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులకు క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పి ంచి క్యాన్సర్ నివారణకు తీసుకోవలసిన జాగ్ర త్తలపై అవగాహన కల్పించారు చెడు అలవాటు లకు దూరంగా ఉండాలని సూచించారు కార్య క్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొ న్నారు. స్వర్ణ గ్రామం జడ్పీ హైస్కూల్ నందు పిహెచ్సి ఆధ్వర్యంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్స వం ఘనంగా నిర్వహించారు. డాక్టర్ ప్రియ ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ నిర్వహించి క్యాన్స ర్ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజ లకు అవగాహన కల్పించారు ముందస్తు స్క్రీనిం గ్ పరీక్షల వలన క్యాన్సర్ వ్యాధిని నివారిం చవచ్చని సూచించారు కార్యక్రమంలో పిహెచ్సి సిబ్బంది ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



## ఇడుపులపాడు, పూసపాడులో...

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఇంకొల్లు మండలంలోని ఇడుపులపాడు మరియు పూసపాడు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. మండల వ్యవసాయ అధికారిణి ఎమ్. మేరమ్మ రైతులను ఉద్దేశించి రైతులం దరూ తప్పకుండా 11 అంకెల విశిష్ట నంబరు కలిగి ఉండాలని సూచిం చారు. ముందు రోజులలో రైతే తన పంటను నమోదు ఏ.పి.ఏ.ఐ.ఎం.ఎస్ ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకుని ఉండాలని తెలిపారు. రైతులందరూ భూసార పరీక్ష కార్డులు కలిగి ఉండాలని భూసార పరీక్ష అనుసరించి ఎరువుల వాడకం ద్వారా రైతుల యొక్క వ్యవసాయంపై పెట్టే పెట్టుబడిని తగ్గించు కోవచ్చని వివరించారు. భూసార పరీక్ష కొరకు మట్టి నమూనాలను సేకరి ంచే పద్ధతులను గురించి కూడా రైతులకు వివరించారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు నవీన్, కిషోర్, రైతులు రాంబాబు, అంబటి తాతయ్య, తోటకూర అప్పారావు తదితలు పాల్గొన్నారు.

## ఘనంగా గోరంట్ల పున్నమ్మ వర్ధంతి



ఇంకొల్లు, మేజర్‌న్యూస్: విద్యాదాత గోరంట్ల పున్నమ్మ వర్ధంతి కార్యక్రమం తిమ్మసముద్రం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. 1937లో పున్నమ్మ కుమారుడు గోరంట్ల వెంకన్న ఏర్పాటు చేశారన్నారని ట్రస్టు ఛైర్మన్ చలిశం రాంబాబు వివరించారు. బాటసారులుకు, వృద్ధులకు, వికలాంగులకు భోజన వసతి క్రింద పున్నమ్మ సత్రాన్ని స్థాపించారని గుర్తు చేశారు. అప్పటి నుండి నిర్విరామంగా పున్నమ్మ వర్ధంతి జరుగుతుందని గుర్తు చేశారు. పున్నమ్మ సత్రం ట్రస్టు ఛైర్మన్ చలిచం రాంబాబు, కార్య నిర్వహణాధికారి ఎ. మోహన్ ఆధ్వర్వంలో గోరంట్ల వంశీయుల సమక్షంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. అనంతరం పున్నమ్మ చిత్రపటాన్ని మేళతాళా లతో శ్రీ గోరంట్ల వెంకన్న ఓరియంటల్ కళా శాల విద్యా ర్థులతో గ్రామోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గోరంట్ల వంశీ యులు గోరంట్ల రాంబాబు, ముద్దన రవికు మార్, గోరంట్ల వెంకన్న, శ్రీ గోరంట్ల వెంకన్న ట్రస్టు కార్య నిర్వహణాధికారి వి. శ్రీనివాన్, వెలిది మంగమ్మ ట్రస్ట్ కార్యనిర్వహణాధికారి ఫణి రాజ్, శ్రీ గోరంట్ల కమిటీ మైస్కూల్ హెడ్ మాస్టార్ మరియు ఉపాధ్యా యులు, శ్రీ గోరంట్ల వెంకన్న ఓరియంటల్ కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యా పకులు, తిమ్మసముద్రం గ్రామపెద్దలు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## శరీరభాగాల్లో ఎక్కడైనా క్యాన్సర్ రావచ్చు

నగరం, మేజర్‌న్యూస్: క్యాన్సర్‌ను ముందుగా గుర్తించి నివారించుకోవటం చాలా సులభమని, శరీరభాగాల్లో క్యాన్సర్ ఎక్కడైనా రావచ్చని స్థానిక సామాజిక ఆరోగ్య కేం ద్రం వైద్యాధికారి ఎం. రత్నకుమారి అన్నారు. బుధవారం స్థానిక సిహెచ్‌సీలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని నిర్వ హించారు. డాక్టర్ రత్నకుమారి మాట్లాడుతూ ముఖ్యంగా మగవారిలో నోటి క్యాన్సర్, మహిళల్లో రొమ్ము, గర్భసంచి క్యాన్సర్లు అధికంగా వస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ దీని పై అవగాహన కలిగివుండాలని హెచ్చరించారు. కార్యక్ర మంలో డాక్టర్ శామ్యూల్ ప్రదీప్, డాక్టర్ కిరణ్, డాక్టర్ గణచైతన్య, డాక్టర్ శాంతకుమారి, డాక్టర్ యామినిప్రియా, ఎంఎల్‌హెచ్‌పి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించాలి: ఎస్సై

పర్చూరు, మేజర్‌న్యూస్: స్థానిక పోలీస్ స్టేషన్లో బుధవారం ఆటో డ్రైవర్లతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో పర్చూరు ఎస్సై పులి గోపి ఆటో డ్రైవర్లు పాటించాలిసిన నియమ నిభంధనలు. వివరించారు. ఆటోడ్రైవర్లు తప్పనిసరిగా యూనిఫామ్ ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్ తోపాటు వాహనానికి సంబంధించిన పత్రాలు. తప్పనిసరిగా వెంట ఉండా లని. ప్రభుత్వ నిబంధన ప్రకారం ఆర్టిసి బస్టాండ్ ప్రాంగణంలో ఎలాంటి ఆటోలు నిలుపు రాదని పరిమితిని మించి ప్రయాణికులను ఎక్కించుకో కూడదని ఆటోలపై ఉన్న రేడియం స్టిక్కర్లు టేప్ రికార్డర్లు స్వచ్ఛందంగా తొలగించాలని. ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ ప్రజలకు ఇబ్బంది కలక్కుండా వ్యవహరించాలని లేనియెడల చర్యలు తీసుకుంటామన్నారు.

## పంటను ఆశించే పురుగులు నివారించుకోవాలి



నగరం, మేజర్‌న్యూస్: మినుము పంటలో ఆకుతొలిచే పురుగు, తెల్లదోమ, పేనుబంక, మరూక మచ్చల పురుగు, పొగా కు లద్దె పురుగులు పంటను ఆశిస్తాయని, రైతులు సరైన సమయంలో పురుగుమందులు పిచికారి చేసి నివారించుకోవాలని బాపట్ల ఎఆర్ఎస్ కీటక విభాగం శాస్త్రవేత్త ఎన్ కామాక్షి అన్నారు. బుధవారం మండల పరిధిలోని బోరమాదిగపల్లి రైతు సేవ కేంద్రం వద్ద గుంటూరు వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) వారి ఆధ్వర్యంలో రైతు క్షేత్ర పాఠశాల నిర్వహించారు. శాస్త్రవేత్త కామాక్షి మాట్లాడుతూ పేనుబంక కొమ్మ కాండం పూతపై పొరలా ఏర్పడి రసం పీలుస్తూ నష్టం కల్గిస్తుందని, దీని నివారణకు ఒక లీటరు నీటిలో డైమిథోయెట్ 2 ఎంఎల్ లేక ఎసిపేట్ 1 గ్రా. కలిపి పిచికారి చేయాలని సూచించారు. బాపట్ల ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ అచ్చుతరాజు మాట్లాడుతూ మినుము, పెసర పంటలో రకాలు వివరిస్తూ, విత్తనశుద్ధితో అధిక దిగుబడి సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో రేపల్లె సహాయ వ్యవసాయ సంచాలకులు ఎ. లక్ష్మి, స్థానిక మండల వ్యవసాయాధికారి వి. రమేష్‌బాబు, వ్యవసాయ విస్తరణాధికారులు కె నాగశ్రీనివాసరావు, కె. వంశీకృష్ణ, బెల్లంవారి పాలెం సర్పంచ్ పి. శివరాంబాబు, వివిఎ పి. చైతన్య, కూటమి నాయకులు పమిడిపాముల వీరయ్య, జె. సురేష్, రైతులు పాల్గొన్నారు.

## వార్షికోత్సవ ఆహ్వానం



రేపల్లె, మేజర్ న్యూస్: ఫిబ్రవరి 7న రేపల్లె లో రామ కృష్ణ ఇంగ్లీష్ మీడియా హై స్కూల్ వార్షికోత్సవ వేడుకలలో పాల్గొని అమూల్యమైన సందే శాన్ని అందిం చాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగానే శివప్రసాద్ ను కలిసి రామకృష్ణ స్కూల్ కరస్పాండెంట్ మహేష్ ఆహ్వాన పత్రికలు అందజేశారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రేపల్లె రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## 12న జరిగే సమ్మెకు ఏపిఎంకు సమ్మె నోటీసు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: కార్మికులను బానిసలుగా మారుస్తూ తీసుకొ చ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కార్మిక చట్టాలు యధావిధిగా అమలు చేయాలని, వివోఎల్‌కు ఉద్యోగ భద్రత, కనీస వేతనం, గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం, హెచ్ఆర్ పాలసీ, అక్రమంగా తొలగించిన విధుల్లోకి చేర్చుకోవాలని డిమాండ్ చేస్తూ జరుగుతున్న జాతీయ సమ్మెలో గిద్దలూరు మండలంలో ఉన్న వివోఏ లందరూ పాల్గొంటున్నారని గిద్దలూరు ఏపిఎంకి సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో విఓఏల సంఘం నాయ కులు ఏ. నాగలక్ష్మి, పి. గంగాదేవి, కే. భవాని, మల్లీశ్వరి పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం MARKAPURAM మార్కాపురం BAPATLA బాపట్ల

# గౌరవ్ డాక్టరేట్ అందుకున్న పులివర్తి సోమయ్యకు సన్మానం



కొల్లూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొల్లూరులోని జిల్లా పరిషత్ బాలురు విభాగ ఉన్నత పాఠశాలలో ఆవరణం లో బుధవారం సోమయ్య మిత్రబృందం,పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో గౌరవ డాక్టరేట్ అందుకున్న పులివర్తి సోమయను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భ ంగా జరిగిన సభకు ఆ పాఠశాల ప్రధానోపా ధ్యాయులు రజనీకాంత్ అధ్యక్షత వహించారు. తొలిత కుర్ర సత్యనారాయణ స్వాగత ఉపన్యాసం చేశారు.కొల్లూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అనేక మంది విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇచ్చి వారిని పలు రంగ ఉద్యోగాలలో లభించడం అభినందనీయమని ఆయన అన్నారు. 2000 సంవత్సరంలో విద్యా సంస్థను స్థాపించి తొలిత ఎన్టీఆర్ ఫస్ట్ ద్వారా మరియు వివిధ స్వచ్ఛంద సంస్థల ద్వారా సుమారు ఎనిమిది వేల మంది విద్యార్థులకు తమ సంస్థ ద్వారా శిక్షణ ఇవ్వడం తద్వా ఈ డాక్టరేట్ అవార్డు అందుకోవటం చాలా గర్వకారణం అన్నారు.మరియు కొల్లూరు తాసిల్దార్ బి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని పట్టుదలతో కొల్లూరులో కంప్యూటర్ విద్యను స్థాపించి ఉచిత శిక్షణ ఇవ్వటం ఆ విద్యార్థులను ఉద్యోగ బాటలో నడిపించడం ఆయన కృషి ఫలితంగానే డాక్టరేట్ అవార్డు వచ్చిందని ఆయన అభినందించారు. ఎంపీడీవో నరసింహారావు మాట్లాడుతూ దాతలు పట్టుకొని వాళ్ల సహకారంతో ఈ ప్రాంత పేద విద్యార్థులకు శిక్షణ ఇచ్చి ఉన్నత స్థాయికి అవకాశం కల్పించిన పులివర్తి సోమయ్యను అభినందనీయమన్నారు ఈ కార్యక్రమంలో కొల్లూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ కొల్లూరు తాసిల్దార్ బి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో నరసింహారావు, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రజనీ కాంత్,బాలికల విభాగ ప్రధానోపాధ్యారాలు ధనలక్ష్మి,ఫోర్ ఫ్రెంట్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ అనిత కుమారి రాజన్, సాయి వాసవి విద్యా సంస్థల డైరెక్టర్ ఉప్పు శ్రీనివాసరావు,కుర్ర సత్యనారాయణ, గోరికపూడి. ప్రసాద్, గోగినేని. చంద్రశేఖర్, పెద ూడి. నాగరాజు, కిరణ్ బాబు మేడికొండ. అనిల్ కుమార్, ధావులూరి ఏడుకొ ండలు, ఆర్.ఎం.పి ఏటుకూరి వరప్రసాద్,కొల్లూరు ఏఎస్ఐ అర్జున్ రావు, పి ఈ టి పెదపూడి నాగేశ్వర రావు, డాక్టరేట్ అందుకున్న పులివర్తి సోమయ్య దృశ్యాలతో ఘన ంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## గృహాల మధ్య స్మశానవాటిక ఏర్పాటు నిలిపివేయాలి

రేపల్లె, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కైతేపల్లి గ్రామపంచాయతీ దళిత సమీపంలో వేరే గ్రామానికి చెందిన వారు స్మశాన వాటిక నిర్మాణానికి ప్రయత్నాలు చేస్తున్నారని వాటి వల్ల చుట్టుపక్కల నివాసాలు ఉంటున్న వారికి అనేక ఇబ్బందులు ఎదురవుతాయన గ్రామ సర్పంచ్ మండలి అంజయ్య అన్నారు బుధవారం గ్రామంలోని ప్రజలతో కలిసి మండల తాసిల్దార్ మోర్ల శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ ఆ పక్కనే ప్రభుత్వం వారు కేటాయించిన ఇళ్ల స్థలాలు కూడా ఉన్నాయని దగ్గరలోనే మంచినీటి కొరకు పంపులు కూడా ఏర్పాటు చేసే యమని ఇప్పుడు వేరే గ్రామం వారు వీటి మధ్యలో స్మశానం ఏర్పాటు చేయ డానికి ప్రయత్నాలు చేయడం గ్రామ ప్రజలను ఇబ్బందులు గురి చేయడమే అన్నారు. కార్యక్రమంలో దళిత వాడ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## రసాయన రహిత సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహం

అద్దంకి, మేజర్‌న్యూస్: రసాయన రహిత సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు.మండలంలోని కలవకూరు, సింగరకొండపాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ ఓ మాట్లాడుతూ రసాయన ఎరువులు మరియు పురుగుమందులు వాడకుండా పండించిన రైతుల ఉత్పత్తులను ప్రభుత్వ ఖర్చు తో పరీక్షకు పంపించి రసాయన అవశేషాలు లేని ఉత్పత్తులకు సర్టిఫికెట్ అందించి అధిక ధర మరియు ఆదాయం పొందే విధం గా ప్రణాళిక సిద్ధం చేస్తుందని తెలిపారు. దీని కోసం ఒక్కొక రైతుకి 13,500 రూపాలు ఖర్చు చేస్తుందన్నారు. ప్రతి రైతు ఈ పంట నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ పంట నమోదు తో ప్రభుత్వం మద్దతు ధర లభిస్తుందన్నారు. కార్యక్రమం లో గ్రామ వ్యవసాయ సహాయకులు సీత, ప్రత్యూష, శ్రీలక్ష్మి, సాయిబాబు, ఆత్మ బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ శేషారావు తదితరులు పాల్గొన్నారు.



## 'చేర్పిద్దాం ప్రభుత్వ బడిలో' పోస్టర్ ఆవిష్కరణ

అద్దంకి, మేజర్‌న్యూస్: ప్రభుత్వ బడిలో పిల్లలను చేర్పిద్దాం- ఊరి బడిని కాపాడుదాం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం పట్టణంలోని మండల విద్యా వనరుల కేంద్రం వద్ద బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ 2 కెవి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా యుటిఎఫ్ సంఘం ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించుటకు ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహించడం హర్షించదగిన విషయమని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అనేక వసతులు కల్పించినదని కావున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలను ప్రజలకు తెలియజేస్తూ వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేలా చూడవలసిన బాధ్యత ప్రతి ఒక్క ఉపాధ్యాయునిపై ఉన్నదని యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాబురావు అన్నారు. రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపుని మండలంలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు పాటించి అద్దంకి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు అధిక సంఖ్య లో చేరేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బివి రత్నం, బి పూర్ణచంద్రరావు కోరారు. కార్యక్రమం లో హనుమంతరావు, చంద్రశేఖర్, గంగాధర్, కృష్ణారావు, కోటేశ్వరరావు, సాంబశివరావు, బాబురావు, విశ్వరూప చారి, జాషువా తదితరులు పాల్గొన్నారు.

## దేవుడు క్షమించినా వైసిపిని ప్రజలు క్షమించరు



అద్దంకి, మేజర్‌న్యూస్: టీటీడీ లో గత ప్రభుత్వ హయంలో శ్రీవారి లడ్డు తయారీలో నెయ్యికి బదులు రసాయానాలతో కూడిన సింథటిక్ కలిగిన నెయ్యితో కల్తీ లడ్డూలను తయారు చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వైసీపీ నాయకులు వ్యవహరించిన తీరును జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర మెంబర్, అద్దంకి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుడు గోరంట్ల సాయి ఖండించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన టీటీడీ స్వామివారి లడ్డుప్రసాదం కల్తీ చేసి, అక్రమ సంపాదన లక్ష్యంగా, హిందువుల పవిత్రతను దెబ్బతీసే విధంగా రసాయనంతో కూడిన నెయ్యి సరఫరా చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల సిట్ దర్యాప్తులో లడ్డు తయారీలో పూర్తిగా నెయ్యిని వినియోగించలేదని కుండబద్దలు కొట్టినట్టు చెబుతున్నప్పటికీ, వైసీపీ శ్రేణులు దీన్ని తప్పుదోవ పట్టించేందుకు రాష్ట్రంలో అనేక అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతూ, కుల, మత పరమైన విద్వేషాలను కలిగిస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని వాపోయారు. గత వైసీపీ ప్రభుత్వంలో పేదలకు చేసిన పాపాలకు ఫలితంగా 150 యొక్క సీట్ల నుండి 11 సీట్లకు దిగజారి పోయారని అన్నారు. రాష్ట్రంలో వైసిపి చేస్తున్న దిగజారుడు రాజకీయాలను ప్రజలంతా గమనిస్తున్నారని, దేవుడు క్షమించినా ప్రజలు క్షమించరని అన్నారు.



## విద్యార్థులకు ఆల్ఇన్‌వన్ పుస్తకాలు పంపిణీ

అద్దంకి, మేజర్‌న్యూస్: ఏజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎక్స్ప్రెస్ క్యు (ఆల్ఇన్‌వన్ ) టెస్ట్ బుక్స్ పంపిణీ ప్రకాశం జూనియర్ కళాశాల, తిమ్మాయ పాలెం జడ్పీ పాఠశాల ఆవరణలో గల ఇంటర్మీడియట్ విద్యార్థులకు అందజేశారు. మల్లాది సుబ్బారావు ( ఆయుర్వేద వైద్యులు) జ్ఞాపకార్థం విద్యార్థిని విద్యార్థులకు ఎక్స్ప్రెస్ క్యు ( ఆల్ ఇన్ వన్) బుక్స్ ఉచితంగా అందించినట్లు పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు తెలిపారు. ప్రిన్సిపాల్ యు. కోటేశ్వరమ్మ మాట్లాడుతూ ఈ విధమైన మంచి అవకాశాలు అందిపుచ్చుకొని మంచి మార్కులు తెచ్చుకోవాలని అన్నారు.. పాఠశాల హెచ్ఎం గంగాధర్ మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి విలువైన మంచి పుస్తకాలు ఉచితంగా అందించడం విద్యార్థుల భవిష్యత్తు కోసమని గంగాధర్ అన్నారు. కార్యక్రమంలో మల్లాది శ్రీనివాసరావు, మల్లాది భగవాన్, ఉపాధ్యాయులు రంగి శెట్టి శ్రీనివాసరావు,, డాక్టర్ జి ఆనంద్, కే బుచ్చిబాబు, కే రాజేశ్వరి, వి పద్మావతి, వెంకటేశ్వర్లు, సురేష్, రవీంద్ర, మధు, గోవిందయ్య, పిచ్చి రెడ్డి తదితరులు ఉన్నారు.

## ముందే గుర్తిస్తే క్యాన్సర్‌ను కుష్టు వ్యాధిని నివారించవచ్చు



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: నేడు ఆధునిక వైద్యంతో క్యాన్సర్ ను కుష్టువ్యాధినిపూర్తిగా నయం చేయవచ్చని సంతరావూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కె. కీర్తి సరోజ్ అన్నారు. బుధవారం కడవకుదురు సచివాలయంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కీర్తి సరోజ్ మాట్లాడుతూ ఆధునిక వైద్యంతో క్యాన్సర్ ను పూర్తిగా నయం చేయవచ్చని, ప్రాథమిక దశలో గుర్తించే అత్యాధునిక నిర్ధారణ పద్ధతులు అందుబాటులో ఉన్నాయని అన్నారు. పొగాకు ఉత్పత్తులు, మద్యం, కాలుష్యం వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఉన్నాయని, వాటికి దూరంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా కుష్టి వ్యాధి లక్షణాలు, నివారణపై పలు సూచనలు చేశారు. శరీరంపై స్పర్శ లేని రాగి రంగు మచ్చలు, చెవులు లేదా ఎదపై బుడగలు, కనుబొమ్మల వెంట్రుకలు రాలిపోవడం, కనురెప్పలు పూర్తిగా మూతపడకపోవడం వంటి లక్షణాలు ఉంటే లెప్రసీగా అనుమానించవచ్చని తెలిపారు. ఈ వ్యాధి అంటువ్యాధి కాదని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ఉచితంగా ఆరు నెలలు లేదా 12 నెలల పాటు ఎం.డి.టి మందులతో పూర్తిగా నయం చేయవచ్చని తెలిపారు. కుష్టు రహిత దేశ నిర్మాణానికి కృషి చేద్దామని ఈ సందర్భంగా ఆమె ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.హెచ్.పి, కె. స్మైలీ, ఏఎన్ఎం కోటేశ్వరమ్మ మరియు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



## రైతులకు ఏపి ఎయిమ్స్ 2.0 యాప్

రేపల్లె, మేజర్‌న్యూస్: గ్రామాల్లోని రైతులకు ఏపీ ఎయిమ్స్ 2.0 యాప్ రైతులే స్వయంగా వారి ఫోన్ ద్వారా ఈ పంట నమోదు చేసుకునే అవకాశం ఉందని మండల వ్యవసాయ శాఖ అధికారి అవ్వారు మహేష్‌బాబు అన్నారు. బుధవారం మండల పరిధిలోని చాటగడ్డ కామరాజు గడ్డ పంచాయతీలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం భాగంగా మొక్కజొన్న మినుము పంట పొలాలను ఏవో పరిశీలించి రైతులకు పలు సూచనలు సలహాలు అందజేశారు అనంతరం ఏవో మాట్లాడుతూ రైతులు వారి ఫోన్లో ఏపీ ఎయిమ్స్ 2.0 యాప్ ను ప్లే స్టోర్ నుంచి డౌన్లోడ్ చేసుకోవాలని తెలిపారు అలాగే ప్రతి ఒక్క రైతు కూడా ఈ యాప్ ను ఉపయోగించుకుని పంట నమోదు ఇతర వ్యవసాయ సంబంధిత వివరాలు తెలుసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో వి ఏ ఏ లు హిమబిందు భువనేశ్వరి రైతులు పాల్గొన్నారు.

## భవిత కేంద్రాన్ని సందర్శించిన ఎంఈఓలు



నిజాంపట్నం, మేజర్ న్యూస్: నిజాంపట్నం ఏజీకే పేటలోని భవిత కేంద్రాన్ని బుధవారం మండల విద్యాశాఖ అధికారులు ఆర్.శోభా చంద్, జి.శేషుగోపాలం సందర్శించారు.ఈ సందర్భంగా భవిత సెంటర్‌లో నిర్వహిస్తున్న ఫిజియోథెరపీ క్యాంపును పరిశీలించి పలు సూచనలు, సలహాలు అందించారు.అలాగే భవిత కేంద్రంలో అమలవుతున్న ఐ.ఈ.కార్యక లాపాలు, వాటికి సంబంధించిన వివిధ రికా ర్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులకు అందిస్తున్న సేవలు అభినందనీయమనిప్రశంసించారు.ఈ కార్యక్రమంలో భవిత కేంద్రం సహిత విద్యా ఉపాధ్యాయులు వేల్పుల విజయకుమార్, ముల్పూరు కల్పనా, ఫిజియోథెరపిస్ట్ పి.సుబుజ్జి ప్రశాంత్, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యా యులు యన్.వెంకటేశ్వరరావు, ఉపాధ్యా యులు డి.హరి బాబు, ఎస్తేరు రాణి తదితరులు పాల్గొన్నారు.

# టిడ్కో గృహాలను లబ్దిదారులకు అందించాలి

రేపల్లె, మేజర్‌న్యూస్ : టిట్కో గృహాలను సాధించుకునే వరకు లబ్ధిదారులు ఐక్యంగా పోరాడాలని టిట్కో ఇళ్ళ సాధన సమితి లీగల్ అడ్వైజర్ పి. నాగాంజనేయులు పిలుపు నిచ్చారు. రేపల్లె పురపాలక సంఘ పరిధిలోని టిట్కో గృహాల నిర్మాణ పనులను సత్వరం పూర్తిచేసి లబ్ధిదారులకు అందించాలని డిమాండ్ చేస్తూ టిట్కో ఇళ్ళ సాధన సమితి ఆధ్వర్యంలో బుధవారం లబ్ధిదారులు మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగాంజనేయులు మాట్లాడుతూ పురపాలక సంఘ పరిధిలోని 28 వార్డుల్లో అర్హులైన పేదలకు గృహాలను నిర్మించి ఇచ్చేందుకు గత తొమ్మిది సంవత్సరాల క్రితం అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం టిట్కో గృహాలను అందించేందుకు లబ్ధిదారులను ఎంపిక చేయటం జరిగిందన్నారు. ఎంపికైన లబ్ధిదారులు తమ వాటాదనం చెల్లించాలని అధికారులు ఆదేశాల మేరకు వేలాది రూపాయలు అప్పులు చేసి ప్రభుత్వానికి చెల్లించడం జరిగిందన్నారు. సాధన కమిటీ గౌరవ అధ్యక్షులు గొట్టుముక్కల బాలాజీ మాట్లాడుతూ సుమారు 13 ఎకరాల్లో చేపట్టిన గృహ నిర్మాణ పనులు నిలిచిపోవడంతో ఎనిమిదేళ్లుగా లబ్ధిదారులు అద్దె ఇళ్లల్లో నివాసాలు ఉంటూ అనేక అకచోట్లు పడుతున్నారని ఆవేదన చేశారు. ఈ కార్యక్రమంలో సాధన సమితి కార్యదర్శి జానం మురళీకృష్ణ, మధుసూదన శర్మ, కే.సుబ్బారావు, దుర్గ, సుమతి, పద్మావతి, రాజ్యలక్ష్మి, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.





## ఆకుమచ్చ తెగుళ్లు ఆశించకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ప్రస్తుతం వేరు శనగ పంట పూత-కాయ దశలో ఉన్నందున ఈ దశలో టిక్కా ఆకుమచ్చ తెగుళ్లు ఆశించే ప్రమాదం అధికంగా ఉంటుందని బాపట్ల ఏరువాక శాస్త్రవేత్తలు కె.అచ్చిత రాజు, ఎన్.కామాక్షి తెలిపారు. బుధవారం మండలంలోని దిండి గ్రామంలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో వారు పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు. ఆకుమచ్చ తెగుళ్ల నివారణకు ఎకరాకు సాఫ్ 400 గ్రాములు లేదా ప్రోపికొనజోల్ 200 మిల్లీ లీటర్లు మందును వాడాలని సూచించారు. తెగుళ్ల తీవ్రత ఎక్కువగా ఉన్నచో నేటివో 160 గ్రాములు మందును 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. రేపల్లె ఏడీఏ అద్దేపల్లి లక్ష్మి సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులపై రైతులకు వివరించారు. అలాగే మండల వ్యవసాయ అధికారి చుక్కా విజయరాజు మాట్లాడుతూ ప్రతి రైతు తప్పనిసరిగా రైతు విశిష్ట నమోదు సంఖ్య (ఫార్మర్ ఐడీ) ఈ నెల 15వ తేదీ లోగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిజాంపట్నం మండల ఐ-టీడీపీ అధ్యక్షుడు పరిశా నాగ కిషోర్, ఏఈవోలు తిరుపతమ్మ, ప్రేమ్ కుమార్, వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.



## గర్భిణీలు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలి

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: గర్భిణీలు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకుంటూ పౌష్టికాహారం తీసుకోవాలని పల్లపట్ల సీడీపీఓ ఎం.అనసూయ అన్నారు. బుధవారం నిజాంపట్నంలోని ఫిషర్మెన్ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన గర్భిణీ స్త్రీల నమోదు కార్యక్రమం లో సీడీపీఓ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తల్లిశిశు ఆరోగ్యానికి తీసుకోవలసిన పౌష్టికాహారం గురించి వివరించారు. అలాగే నిజాంపట్నంలోని మొగమధారమ్మ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన ముస్తాబు కార్యక్రమంలో సీడీపీఓ పాల్గొని, చిన్నతనం నుంచే పిల్లల్లో పరిశుభ్రతపై తల్లులు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ ఎం.గౌరి, అంగన్వాడీ కార్యకర్తలు లక్ష్మీకుమారి, ఉష, పలువురు తల్లులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం: సిడిపిఓ లక్ష్మీదేవి




అమృతలూరు,మేజర్ న్యూస్: బాల్య వివాహాలు జరపడం చట్టరీత్యా నేరమని సిడిపిఓ లక్ష్మీదేవి అన్నారు. బుధవారం అమృతలూరు ఎంపీడీవో కార్యాలయంలో మిషన్ వాత్సల్య పథకం లబ్ధిదారులు మరియు బాల్యవివాహాలపై తల్లులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అమృత లూరు,మోపర్రు సెక్టార్ సూపర్వైజర్లు నాంచారమ్మ విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో సిడిపిఓ లక్ష్మీదేవి మాట్లాడుతూ మిషన్ వాత్సల్య పథకం కింద ఎంపికైన లబ్ధిదారులు ప్రభుత్వ పాఠశాలలోనే చదువు అభ్యసించాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలో చదివితే ఈ పథకం వర్తించదన్నారు. 18 సంవత్సరాల వయసు వచ్చేవరకు లబ్ధిదారులు కచ్చితంగా చదువు కుంటేనే మిషన్ వాత్సల్య పథకం వర్తిస్తుందన్నారు. లబ్ధిదారుల మానసిక స్థితి ఎలా ఉన్నది వారు చదువుకున్న ప్రయోజకులు అయ్యేవిధంగా చూడటమే ఈ పథకం ముఖ్య ఉద్దేశం అన్నారు. బాల్య వివాహాల వల్ల బాలిక లకు మానసిక ఎదుగుదల ఉండద న్నారు. ఎంపీడీవో మారుతి శేషమాంబ మాట్లా డుతూ బాలికలకు 18 సంవత్సరాలు బాలురకు 21 సంవత్సరాలు వయసు రాకుండా వివా హాలు చేయరాదన్నారు. అంగన్వాడి కార్యకర్తలు బాల్య వివాహాల పై తల్లులకు అవగాహన సదస్సు నిర్వహించాలన్నారు. ముందుగా గ్రామంలో బాల్య వివాహాలపై జరిగే అనర్థాల గురించి వివరిస్తూ ర్యాలీ నిర్వహించారు. సూ పర్వైజర్లు నాంచారమ్మ విజయలక్ష్మి, అమృతవాణి, శకుంతల, పద్మావతి, సంపూర్ణ,సునీత, ఫజరు న్నిసా, రజని, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే సహకారంతో పంపుహౌస్ పనులు

యద్దనపూడి, మేజర్ న్యూస్: గత ఎనిమిది సంవత్సరాలుగా అనంతవరం గ్రామంలో శిధిలావస్థలో ఉన్న పంపుహౌస్ ను గురించి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు దృష్టికి తీసుకెళ్లిన అనంతవరం టిడిపి నాయకులు గుదే తారక రామారావు, వంశీకృష్ణ, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే,ఎంపీ నిధుల నుంచి 10 లక్షల రూపాయలు మంజూరు చేయించారు. దీంతో పంపు హౌస్ పనులు శరవేగంగా ప్రారంభించిన టిడిపి నాయకులు. నూతన పంప్ హౌస్ మంజూరు చేయించినందుకు గాను ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావుకి అనంతవరం గ్రామస్తులుకృతజ్ఞతలు తెలియచేశారు.



## పందులను రహదారుల పైకి వదలరాదు

రేపల్లె, మేజర్‌న్యూస్: పట్టణంలో రోడ్లపై కి పందులను వదలడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని పందుల పెంపకం దారులు యజమానులు వాటిని కట్టడి చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కే సాంబశివరావు హెచ్చరించారు బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పోలీస్ శాఖతో కలిసి పందుల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ సాంబశివరావు మాట్లాడుతూ రోడ్లపైకి వచ్చిన పందులను ప్రతి శనివారం పట్టించి అడవులలో వదులుతామని తెలిపారు పట్టణ పరిశుభ్రతకు పందులు పెంపకం దారులు కూడా సహకరించి వాటిని ఊరికి దూరంగా ఉంచుకోవాలని సూచించారు.

## మా వీధికి లైట్లు మరిచిపోయారు!



బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలోని నక్కబుక్కలపాడు గ్రామంలో అసిస్టు కాలనీ మొదటి వీధిలో నెల రోజులకు పైగా వీధి దీపాలు మొరాయించాయి. దీంతో వీధి మొత్తం గాఢాంధకారంలో మునిగిపోయింది. సమీపంలోని వ్యవసాయ భూముల నుండి విష సర్పాలు రాత్రివేళ రహదారిపైకి సంచరిస్తుండటంతో కాలనీవాసులు తల్లడిల్లుతున్నారు. రాత్రి వేళ కూడా పిల్లలు రహదారిపై ఆటలాడుతున్న కారణంగా ఎప్పుడు ఏ విధమైన ప్రమాదం ముందుకు వస్తుందోనని తల్లిదండ్రులు తల్లడిల్లుతున్నారు. సమీపంలోని సచివాలయంలో ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన స్పందించేవారు కరువయ్యారని, కనీసం మురుగు నీటి ఆవాసాలలో బ్లీచింగ్ కూడా చల్లటం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీధిలైట్ల నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని, ఏ విధమైన ప్రమాదాలు తలెత్తకముందే సంబంధిత అధికారులు స్పందిస్తే కాలనీ వాసులకు మేలు చేసిన వారు అవుతారు.



## బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని కేజీబీ స్కూల్లోని బాలికలకు ఉమెన్ సేఫ్టీ, సైబర్ సెక్యూరిటీ, శక్తి యాప్‌ల గురించి స్థానిక ఎస్సై కృష్ణ పావని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలకు బాలురు ఎలాంటి ఇబ్బందులు చేసినా వారిని వెంబడించిన బాలికలు వెంటనే శక్తి యాప్‌కు ఈ ఫిర్యాదు చేయవలసిందిగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీఎస్ కరస్పాండెంట్ సుశీల ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.



## పుష్పాలంకరణ వేడుక

బాపట్ల, మేజర్‌న్యూస్: బండ్రెడ్డి గోపి జ్యేష్ఠ పుత్రిక వర్షిత పుష్పాలంకరణ వేడుకలు పట్టణంలోని తన నివాసం లో బుధవారం జరిగాయి. ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు, ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ చిన్నారిని ఆశీర్వదించారు.

## తిరునాళ్లకు వచ్చే ప్రజలకు సౌకర్యాలు కల్పించాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని అరవపల్లి గ్రామంలో వేంచేసిన శ్రీ బాల కోటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు మహా శివరాత్రి తిరణాల సందర్భంగా వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల తాసిల్దార్ మెర్ల శ్రీనివాసరావు అధికారులకు సూచించారు. బుధవారం అరవపల్లి గ్రామంలో దేవస్థాన ఆవరణలో రెండవ కోర్డినేషన్ సమావేశం నిర్వహించారు. సమావేశము నకు హాజరైన మండల స్థాయి అధికారులందరికీ తాసిల్దార్ వారు వారి డిపార్ట్మెంట్ నుండి తీసుకోవలసిన చర్యలపైన దిశ నిర్దేశం చేశారు. అదేవిధంగా తిరునాళ్లకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకుని శివరాత్రి తిరుణాళ్లను ఘనంగా నిర్వహించవలసిందిగా తెలిపి ఉన్నారు. ఈ సందర్భంగా సదర దేవస్థానము కార్యనిర్వాహ ణాధికారి దేవి వెంకట అప్పలాచార్యులు ధర్మకర్త కొమ్మూరు సత్యనారాయణ భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా స్వామి దర్శనము కల్పించె దమని శివరాత్రి ఉత్సవముల ఏర్పాట్లు పూర్తిగా చురుకుగా సాగుతున్నవి అని తెలిపి నారు. బ్యారికెట్స్ క్యూ లైన్లు వచ్చిన వివిధ శాఖల అందరికీ స్టాల్ ఏర్పాటు చేయుట జరు గును అని తెలిపినారు శివరాత్రి సందర్భంగా పార్కింగ్ ప్లేస్ ను పోలీస్ శాఖ వారు రెవెన్యూ శాఖ వారు గ్రామపంచాయతీ వారు సదర స్థల ముల ను పరిశీలించి తగు సూచనలు అందజేశారు.

## నేడు రూరల్ గ్రామాల్లో విద్యుత్తుకు అంతరాయం

రేపల్లె, మేజర్‌న్యూస్: గంగడిపాలెం ఫీడర్ నందు 33 కెవి విద్యుత్ లైన్లు అత్యవసర మరమ్మత్తులు కారణంగా రాజుకాలవ, రాజులచెరువు, శాంతినగర్,లంకెవానిదిబ్బ గ్రామాలలో ఇళ్లకు రొయ్యల చెరువులకు విద్యుత్ సరఫరా ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు అంతరాయం ఏర్పడుతుంది. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి శ్యామ్ సుధాకర్ బాబు వినియోగదారులను కోరారు.

# 'దళిత ఉద్యమ చరిత్ర' క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్

**సూర్యప్రతినిధి, బాపట్ల**

దళిత నేత నీలం నాగేంద్ర రూపొందించిన దళిత ఉద్యమ చరిత్ర కాలెండర్ ను బాపట్ల జిల్ల కలెక్టర్ వినోద్ కుమార్ బుధవారం తన ఛాంబర్ లో ఆవిష్కరించారు. దళిత ఉద్యమ చరిత్ర కాలెండర్ ప్రత్యేకత గురించి బాపట్ల జిల్లా కలెక్టర్ కు సంఘటన తేదీలు వాటి ప్రాముఖ్యత నెలలువారీగా వివరించారు. జనవరి ఒకటిన మహర్ సైనికుల విజయోత్సవ దినం, అలాగే జనవరి మూడున భారతీయ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిభాయ్ పూలె జయంతి, జనవరి 13 విరసం నేత కళ్యాణ్ రావు అంటరానివాసంతం ఆవిష్కరణ, జనవరి 26 అంబేద్కర్ రిపబ్లిక్ డే అని కలెక్టర్ కు వివరించారు. ఫిబ్రవరి నెలలో 14 తేదీన ఆంధ్రప్రదేశ్ ఏకైక దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి, మార్చి 15 న బహుజన రాజ్యాధికార దాస్యనికుడు అంబేద్కర్ కలలపంట కాన్షిరాం జయంతి 16 వ తేదీ మహాద్ చెరువు పోరాటం, ఏప్రిల్ 11న మహాత్మ జ్యోతి రావ్ పూలే జయంతి, ఏప్రిల్ 17 న పీపుల్స్ వార్ వ్యవస్థాపకులు విప్లవ మూర్తి సత్యమూర్తి అలియాస్ శివసాగర్ వర్ధంతి తేదీల



ప్రాముఖ్యత విశిష్టతల గురించి కలెక్టర్ కు తెలిపారు. మే 27 న అంబేద్కర్ సతీమణి రామాబాయ్ వర్ధంతి, జూన్ 10వ తేదీ మానవహక్కుల యోధుడు బాలాగోపాల్ జయింతి, జూన్ 12 న లక్ష్మి పేట దళితుల మరణకాండ, మరియు జూన్ 29 అంబేద్కర్ గురువు అయినా కబీర్ జయంతి, జూలై 17 భారతదేశ దళిత ఆత్మగౌరవ పోరాట పోలికేక కరెంచేడు మారానకాండ సంఘటన గాయలను, గేయాలను కుడా కలెక్టర్ కు నీలం విశదీకరించారు. అలాగే ఆగస్టు 6 న దళితులకు వజ్రయుదుమైన sc,st యాక్ట్ ను తెచ్చిన చుండూరు నరమేధం రక్తగీతం గురించి సోదాహరణంగా కలెక్టర్ కు నీలం తెలిపారు. ఆగస్టు 17 న కమ్యూనల్ అవార్డు ప్రకటన 26 తేదీన నారాయణ గురు జయంతి వాటి నేపథ్యం గురించి తెలిపారు. సెప్టెంబర్ లో 28 మహాకవి గుర్రం జాషువా, 29 దళిత తిరుగుబాటు పైడి తేరేష్ బాబు మరణం గురించి తెలిపారు. అక్టోబర్ 14 న అంబేద్కర్ భౌద్ధ ధర్మ స్వీకారం గురించి, నవంబర్ 30 తేదీన బ్రిటిష్ కౌన్సిల్ లో అంబేద్కర్ కార్మిక శాఖ మంత్రిగా నియమించిన వైనాన్ని గూర్చి సవివరంగా తెలిపారు. డిశంబర్ 22 తారీఖున దళిత సమైక్యవాది పీవి రావ్ వర్ధంతి అలాగే డిశంబర్ 25 ఏళ్లుగా కొనసాగుతున్న మనుస్మృతిని అంటరాని కులాల సూరీడు అంబేద్కర్ దహనం చేసిన రోజు అని చారిత్రక ఆధారాలతో దళిత జాతి విముక్తి పోరాటల గాథలు కలెక్టర్ కు నీలం ఉదాహరించారు. దళిత ఉద్యమ సజీవ చరిత్ర ను కాలగమనిగ మార్చిన దళిత నేత నీలం నాగేంద్ర ను బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమం లో దళిత సంఘాల ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ పట్రా బంగారం, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య, కార్యదర్శి కాకుమాను రవి, మేడికొండ మురళి, గొర్రె ముచ్చు ఏలియా పాల్గొన్నారు.



## శ్రీదేవికి శుభాకాంక్షలు తెలిపిన డీలర్లు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండల ఇంచార్జి తహశీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన డిప్యూటీ తహశీల్దార్ శ్రీదేవిని ప్రభుత్వ చౌక్ డిపో డీలర్లు బుధవారం మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో మండల రేషన్ డీలర్స్ అసోసియేషన్ సభ్యులు, జిల్లా అధ్యక్షులు సిహెచ్ వెంకటేశ్వరరావు,మందపాటి పం`మానందకుమార్, వాకా. శివశంకరరావు, సోమన శ్రీనివా సరావు, సాంబశివరావు, ఆట్ల. గిరిరెడ్డి,టీస్ రాణిమ్మ, ఎన్ .యానాది రాజు, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## హత్య కేసులో నిందితులకు పోలీసుల వినూత్న ట్రీట్మెంట్

**– నిందితులను పట్టణంలో నడిపించిన పోలీసులు**

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల పట్టణంలోనే ఆర్ఓబి కింద యువకుడు దారుణ హత్యకు గురైన సంగతి పాఠకులకు తెలిసిందే. అయితే ఈ కేసులో నిందితులుగా ఉన్న ఐదుగురును పోలీసులు మీడియా ముందు ప్రవేశపెట్టారు వివరాలు వెల్లడించిన సంగతి విధితమే.అయితే హత్య కేసులో నిందితులకు బుధవారం ఒకటవ పట్టణ పోలీసులు వినూత్న ట్రీట్మెంట్ ఇచ్చారు. పట్టణంలోని పలు ప్రధాన రహదారిలో బహిరంగంగా నడిపించారు.ప్రేమ వ్యవహారంలో కొండే త్రినాధ్ (19) అనే యువకుడికి మద్యం తాగించి పట్టణంలోని ఆర్ఓబి కింద రైల్వే ట్రాక్ వద్ద పథకం ప్రకారమే హత్య చేసిన షేక్ గౌస్ ఈసుబు, వల్లెపు దేవ హర్ష,శీలం భగవంతుడు, వారికి సహకరించిన కే చంద్రప్రకాష్, వల్లెపు వాసు మొత్తం ఐదుగురును పోలీసులు అరెస్టు చేశారు. అయితే నిందితులందరినీ పోలీసులు గడియారం స్థంభం సెంటర్,హాస్పిటల్ రోడ్డు లో నడిపించి విన్నత్న పనిష్మెంట్ ఇచ్చారు.పోలీసులు ట్రీట్మెంట్ తో పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# నేడు ఛలో ఢిల్లీని జయప్రదం చేయాలి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఏ.ఐ.జె.ఏ.సి.టి.ఒ ఈనెల 5వ తారీఖున చలో ఢిల్లీలో నిర్వహించే పార్లమెంట్ మార్చ్ కార్యక్రమానికి ఉపాధ్యాయులు అందరూ హాజరై జయప్రదం చేయవలసిందిగా ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జి.హృదయరాజు ప్రధాన కార్యదర్శి ఎస్ చిరంజీవి కోరారు.ఇన్సర్వీస్ టీచర్లకు టెట్ మినహాయింపు ఇవ్వాలని 30 /20 సంవత్సరాల తర్వాత టెట్ నిర్వహించడం అసంబద్ధమని ఇన్ సర్వీస్ టీచర్లకు మినహాయింపు ఇస్తూ పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు తేవాలని కోరారు సిపిఎస్ మరియు యుపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని ఓ.పి.ఎస్‌ను పునరుద్ధరించాలని కోరారు. 2020 నూతన జాతీయ విద్యా విధానాన్ని ఉపసంహరించుకోవాలని అలాగే ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఓటు హక్కు కల్పించాలని కోరారు విద్యార్థులు తక్కువగా ఉన్న ప్రాథమిక పాఠశాలలు మూసివేసే విధానానికి స్వస్తి పలకాలని అలాగే ఉపాధ్యాయులకు బోధనకు దూరం చేసి బోధ నేతర పనులకు రద్దుచేసి పేద బలహీన బడుగు వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య అందేట్లుగా చేయాలని కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ చేయాలని కోరుతూ వివిధ డిమాండ్ల కోసం ఫిబ్రవరి 5న జరుగుతున్న చలో ఢిల్లీకి విరివిగా ఉపాధ్యాయులు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా ఏపీటీఎఫ్ పక్షాన కోరుతున్నాము. రాష్ట్ర ఏపీటీఎఫ్ మాజీ ఉపాధ్యక్షులు వై.శ్రీనివాసులు మార్కాపురం జిల్లా ప్రధాన కార్యదర్శి టి.పాండురంగ స్వామి గౌరవ అధ్యక్షులు ఎస్.హుమాయున్ కబీర్, మార్కా పురం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్‌వి శేషు కుమారు, జిల్లా అకాడమిక్ సభ్యులు డి.వెంకటేశ్వర్లు గిద్దలూరు సీనియర్ ఏపీటీఎఫ్ నాయకులు డివి పిచ్చయ్య, ఎంవి రమేష్ తదితరులు సంయుక్త ప్రకటన విడుదల చేశారు.



## కేజీబీవీలో బాలికలకు బ్లడ్ గ్రూపింగ్ పరీక్షలు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కే.బిట్రగుంట గ్రామంలో కేజీబీవీ పాఠశాలలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్యశాఖ అధికారి సూచనలను గురించి బుధవారం 110 మంది బాలికలకు బ్రెడ్ గ్రూపింగ్ పరీక్షలు నిర్వహించడం జరిగిందని ప్రాథమిక వైద్యాధికారి కే.కావ్య తెలిపారు. నమోదు చేసే కార్యక్రమం మిగిలిన వసతి గృహాలను పాఠశాలలను దశాలవారీగా నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ ఏ.సురేష్ బాబు, సూపర్వైజర్ తిరుపతమ్మ, చంద్రశేఖర రావు, ఎంఎల్ హెచ్పి శ్రీనాథ్ పాల్గొన్నారు.




## భీమవరంలో 'పొలం పిలుస్తుంది'

ఉలవపాడు, మేజర్‌న్యూస్ఫ మండలంలోని భీమవరం గ్రామంలో పొలంపిలుస్తోంది కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి విజయకుమార్ మాట్లా డుతూ పంట వేసిన ప్రతి రైతు విధిగా పంట నమోదు చేయించుకోవాలని, పొలం పాస్ బుక్, ఆధార్, మొబైల్‌తో మీ గ్రామంలోని వ్యవసాయ సహాయకులను కలవాలని తెలిపారు. పంట నమోదు చేసుకున్నావారికి మాత్రమే ప్రభుత్వం ద్వారా వచ్చు రాయితీలు వినియోగించు కొనే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో వివిఎ సురేష్, రైతులు పాల్గొన్నారు.

# రోడ్ల విస్తరణకు అభ్యంతరాలుంటే తెలపాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: పురపాలక సంఘానికి చెందిన భవిష్యత్తు బృహత్తర ప్రణాళిక పురపాలక సంఘం అధికారులు సిద్ధం చేసి పురపాలక సంఘం కార్యాలయము నందు, తహశీల్దారు కార్యాలయం, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయము నందు జనవరి 9 వ తేదిన ప్రదర్శించినట్లు మునిసిపల్ కమీషనర్ పర్వతనేని శ్రీధర్ బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కనిగిరి పట్టణ పరిధిలోని ప్రస్తుతము ఉన్న రోడ్లను వెడల్పు చేయుటలో భాగంగా కనిగిరి పట్టణ పరిధిలోని కొత్త రోడ్లు 2041 సంవత్సరం వరకు పట్టణ అభివృద్ధిని గుర్తించి తగు చర్యలు నిమిత్తము ప్రతిపాదించినట్లు తెలిపారు. అభ్యంతరాలు, సలహాలు, సూచనల కొరకు మరో రెండు రోజులు మాత్రమే గడవు కలదని తెలిపారు. ఏదేని అభ్యంతరాలు, సలహాలు, సూచనల ఉన్నయెడల లిఖిత పూర్వకంగా కాని npkani-giri@gmail. comకి మెయిల్ ద్వారా కాని పంపగలరు అని తెలియజేశారు. ప్రస్తుతం సదరు రోడ్లకు సంబంధించి భవనములపై ఎటువంటి చర్యలు తీసుకొనడం లేదని, ఎటువంటి పుకార్లు నమ్మవద్దని తెలియజేశారు. ఏదేని సందేహాలు ఉన్న యెడల పురపాలక సంఘం కార్యాలయంలో సంప్రదించాలన్నారు.



## ఎమ్మెల్యే చెప్పినా పట్టించుకోని వైద్యులు

కర్లపాలెం , మేజర్‌న్యూస్: పరిసరాలు పరిశుభ్రత పాటించని కర్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం.శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మరాజు ఆదేశించిన పట్టించుకోని వైద్యులు.కర్లపాలెం ప్రభుత్వ వైద్యశాల భవనంపై మర్రి తదితర మొక్కలు పెరగడం,భవనంపైన ఉన్న మంచినీటి ట్యాంక్ మరమ్మతులకు గురై నీరు వృధాగా పోతున్నాయి.జనవరి 25 న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు నూతనంగా మంజూరైన యూనిట్ బ్లాక్ నిర్మించడానికి శంకుస్థాపన పూజలు చేయడానికి వచ్చిన శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మరాజు దృష్టికి స్థానిక ప్రజలు తీసుకెళ్లారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చుట్టూ పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు.అయిన ఇప్పటివరకు పట్టించుకోలేదు.భవనం పై మొక్కలు తొలగించాలని, వైద్యశాలపై నీటి ట్యాంక్ ను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# నూతన చట్టాలపై డ్వాక్రా గ్రూపు సభ్యులకు అవగాహన

టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక వెలుగు కార్యాలయంలో బుధవారం ఏపిఎం బుర్రా సుబ్బారావు అధ్యక్షతన సిబ్బందికి డ్వాక్రా సభ్యులకు సైబర్ క్రైమ్, రోడ్డు ప్రమాదాలు, మాదకద్ర వ్యాలు, మహిళలు, విద్యార్థులపై జరుగుతున్న నేరాలుపై, నూతన చట్టంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్సై వి.నాగమల్లేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని డ్వాక్రా గ్రూపు సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నూతనంగా ఏర్పడిన చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. నేరములకు సంబంధించిన



శిక్షలు గురించి అవగాహన కలిగి ఉండి తోటి వ్యక్తులకు కొత్త వ్యక్తులకు చట్టాలపై అవగాహన కలిగి ఉండి ప్రమాదాలను తప్పించుకోవాలని తెలిపారు. అలాగే ఫేక్ కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని, బ్యాంకు సిబ్బందిని చెప్పి ఫోన్ చేసి ఓటీపీలు అడిగే వారి పట్ల జాగ్రత్త వహించాలని తెలిపారు. మహిళలు, విద్యార్థులు పని మీద బయటకు వచ్చిన సమయంలో వారి సమాచారం ఇంట్లోనే వ్యక్తులకు తెలియపరచాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ విధిగా ఎలిఫెంట్ ధరించి ప్రయాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీలు నాటారు వెంకట్రావు, కసుకుర్తి శ్రీను, కవిత, కోటేశ్వరి, ద్రాక్షాయిణి, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

# దొంగే.. దొంగ అన్నట్లు ప్రవర్తిస్తున్న వైసిపి నాయకులు



బాపట్ల, మేజర్‌న్యూస్: తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి పవిత్ర ప్రసాదం లడ్డూ తయారీలో వైసీపీ పాలన కాలంలో కల్తీ నెయ్యి వాడిన మాట నూటికి నూరు శాతం వాస్తవం బాపట్ల జనసేన పార్టీ సమన్వయకర్త నా మన శ్రీమన్నారాయణ అన్నారు. బుధవారం ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ నెయ్యి రసాయనా లతో నిండి ఉందని సిట్ దర్యాప్తులో తేలింది. తిరుమల లడ్డూ ప్రసాదం కోసం వైసీపీ హయాం లో నెయ్యి సరఫరా కాంట్రాక్టోతీవ్ర అవినీతి, అధర్మ చర్యలుచోటుచేసు కున్నాయి. అసలు ఆవులుగానీ, డెయిరీ వ్యాపారంగా లేని కంపెనీలకు ఆవు నెయ్యి సరఫరా కాంట్రాక్ట్ కట్టబెట్టారు. ఆసంస్థలకు కనీసం పాలుసేకరించే వ్యాపారంకూడాలేదు ఇందుకోసం నిబంధనలను అడ్డగోలుగామార్చేశారు. ఆవుపాలుపెరుగు... వెన్నలేకుండానే 60 లక్షల కిలోల నెయ్యి ఏ విధంగా సరఫరా చేశారు .జంతుకొవ్వులతో తయారైన రసాయనాలు అందులో ఉన్నాయి. ఇన్నివాస్తవాలు ఉన్నా వైసీపీ ఇంకాబుకాయింపు మాటలతోప్రజలను మభ్యపెట్టాలని చూస్తోంది. కల్తీనెయ్యివిషయాన్ని ప్రజల్లోకిబలంగా తీసుకువెళ్లిన పవన్ కళ్యాణ్ మీద విమర్శలు చేయడం అర్ధరహితం. వైసీపీ వాళ్ళు ఆత్మ పరిశీలన చేసుకోవాలి.



## మహిళలు ఆర్థిక, స్థితి, సామర్థ్యాలను, పెంపొందించుకోవాలి

పర్చూరు, మేజర్‌న్యూస్: వేగంగా మారుతున్న కాలానికి అనుగుణంగా మహిళలు తమ ఆర్థిక, స్థితి, సామర్థ్యాలను, పెంచుకోవాలంటే 8 అంశాలను అవగాహన కల్పించుకోవాలని. డి ఆర్ డి ఏ జిల్లా ప్రాజెక్ట్ అధికారి కాకి రవి కుమార్ అన్నారు. బుధవారం స్థానిక వెలుగు సమాఖ్య కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో. ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ. గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక వసతులు మరియు అన్ని రంగాలలో అభివృద్ధి మరియు మార్పు జరగాలని ముఖ్యంగా సమాజంలో మార్పు రావాలంటే 1.ఆరోగ్యం 2.విద్య 3.వ్యవసాయం 4. సామాజిక భద్రత 5. ఆస్థుల సృష్టి 6. ప్రవర్తన లో మార్పు 7. సుస్థిర జీవనోపాధి 8. సామర్థ్యత పెంపు 8 అంశాలలో గ్రామాలలోని మహిళలు అవగాహన కల్పించుకొని జీవన ప్రమాణాలు మెరుగు పరచుకోవాలని అన్నారు . కార్యక్రమంలో ఎపియమ్ రామకృష్ణ, విజయ్కు మార్, శ్రీనివాస,మూర్తి నరసింహారావు, అకౌంటెంట్ బి ఝాన్సీ రాణి తదితరులు పాల్గొన్నారు.



## క్యాన్సర్‌పై విజయం స్కానింగ్‌తోనే సాధ్యం: వైద్యాధికారిణి కావ్య

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: క్యాన్సర్‌పై విజయం స్కానింగ్‌తోనే అది సాధ్యపడుతుందని జరుగుమల్లి ప్రాథమిక వైద్య అధికారి కావ్య పేర్కొన్నారు బుధవారం మండల కేంద్రమైన జరుగుమల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ వేడుకలు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.సుధాకర్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమంకు ప్రాథమిక వైద్యాధికారిణి కావ్య ముఖ్యఅతిథిగా పాల్గొని బాలబాలికలతో మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి నివారణకు ఇప్పుడు మార్గం ముందస్తు స్కానింగ్‌తోనే వ్యాధి పసి గట్టవచ్చు అని ఆధునిక పరీక్షలు అందుబాటులోనే ఉన్నాయని ఈ అవకాశాన్ని స్వదినియోగం చేసుకుని క్యాన్సర్ బారిన పడకుండా మనల్ని మనమే రక్షించుకోగలరని హామీ సందర్భంగా తెలిపారు. ఆరోగ్యకరమైన జీవనశైలి మరియు ముందస్తు పరీక్ష ద్వారా క్యాన్సర్ని నివారించు కోవచ్చని తెలిపారు. స్కానింగ్‌తోనే పాటు ప్రస్తుతం హెచ్‌పివి వ్యాక్సిన్ కూడా అందుబాటులోకి వచ్చినందున క్యాన్సర్ని నివారించడం మరింత సులభమని తెలిపారు 14 సంవత్సరాలు నిండిన ప్రతి బాలికకు త్వరలోనే హెచ్పీవీ వ్యాక్సిన్ ఇస్తామని డాక్టర్ కావ్య ఈ సందర్భంగా తెలిపారు. ఈమెతో పాటు సూపర్వైజర్ తిరుపతమ్మ, ఏఎన్ఎం సిహెచ్ ప్రమీల, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాహనల తనిఖీ నిర్వహించిన సిఐ రాంబాబు



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల ప్రధాన రహదారి చీల్ రోడ్డు నందు పట్టణ సీఐ రాంబాబు ఆధ్వర్యంలో బుధవారం వాహన తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీ లో ప్రైవేటు బస్సులు, గూడ్స్ వాహనాలు, కార్లు, బైకులు వాహన పత్రాలు వాహన పత్రాలు లేని వాటి వాహనాలు కి ఫైన్లు విధించారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు.సీఐ రాంబాబు వాహనదారుల తో మాట్లాడుతూ వాహనదారులు వాహన పత్రాలు వాహనంలోనే ఉంచు కోవాలి మద్యం సేవించి వాహనాలు నడపరాదు చిన్నపిల్లలకి వాహనాలు ఇవ్వరాదు ఫోర్ వీలర్ వాహన దారులు సీటు బెల్ట్ తప్పనిసరిగా ధరించవలెను టూ వీలర్ వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించవలెను యాక్సిడెంట్స్ కి ప్రధాన కారణములు ఓవర్ స్పీడ్ లో వెళ్లడం ,మద్యం సేవించి వాహనం నడపటం ,సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం, ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని వాహనదారులకి సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ రాంబాబు , హెడ్ కానిస్టేబుల్ విక్టర్ వారి బృందం పాల్గొన్నారు .

## నేషనల్ స్పేస్ సొసైటీ ప్రాజెక్టులో నారాయణ విజయం



బాపట్ల, మేజర్‌న్యూస్: నేషనల్ స్పేస్ సొసైటీ ప్రాజెక్టులో ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించిన పోటీల్లో 35 దేశాలలో 7000 ప్రాజెక్ట్ నందు ప్రపంచ స్థాయిలో ద్వితీయ స్థానంలో విజయం సాధించి రెండవ స్థానంలో తొమ్మిదో తరగతి విద్యార్థులు చరణ్ శివ సాయి రిషికేష్ శశిధర్ గౌతం నందన్ కలిసి తయారుచేసిన ప్రాజెక్ట్ సెలెస్టియల్ హార్వెస్ట్ ప్రాజెక్టు పేరు. ఈ సందర్భంగా స్కూల్ ఏజీఎం వెంకటేశ్వర్లు ఆర్ ఐ రామకృష్ణ శర్మ ప్రిన్సిపాల్ భాగ్యరాణి కోఆర్డినేటర్ తిరుమలరావు మాట్లాడుతూ నారాయణ విద్యాసంస్థల్లో ప్రాజెక్టుల్లో మన స్కూలు విద్యార్థులు సైన్సుల్లో సాధించిన విజయాన్ని అభినందిస్తూ ఇలా బాపట్ల నారాయణ విద్యాసంస్థల్లో ఇది రెండోసారి ఈ ఘనవిజయం సాధించి ముందంజలో ఉందని తెలియజేశారు అలాగే విద్యార్థులను తల్లిదండ్రులను అభినందించారు, ఈ కార్యక్రమంలో ఏజీఎం వెంకటేశ్వర్లు ఆర్ఐ రామకృష్ణ శర్మ ప్రిన్సిపాల్ భాగ్య రాణి కోఆర్డినేటర్ తిరుమలరావు అకాడమీ డీన్ రవీంద్రబాబు బయాలజీ టీచర్ కీర్తి సంతోష్, ఎన్ ఎస్ ఎస్ ఇంచార్జ్ గోపి టెన్త్ ఇంచార్జ్ సాంబశివరావు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా అవగాహన



వేటపాలెం, మేజర్‌న్యూస్: ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని వేటపాలెం జెడ్పీ హైస్కూల్లో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం, వేటపాలెం2 సిబ్బంది ఆధ్వర్యంలో విద్యార్థులకు క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం పాఠశాల హెచ్ఎం డి. సరోజిని ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, ముందస్తు గుర్తింపు, నివారణ చర్యలు, అలాగే ఆరోగ్యకరమైన జీవనశైలి అలవర్చుకోవాల్సిన అవసరంపై విద్యార్థులకు వివరించారు. క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తిస్తే చికిత్స ద్వారా పూర్తిగా నయం చేసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో వేటపాలెం మండల విద్యాశాఖాధికారి పురుషోత్తం (ఎంఈఓ), కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ డి. సిరోరాణి పాల్గొని విద్యార్థులకు ఆరోగ్య సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సింగరకొండ పాలెంలో ఈ ఆటో ప్రారంభం



అద్దంకి, మేజర్‌న్యూస్: మండలంలోని సింగరకొండ పాలెం పంచాయితీ పరిధిలో గల దేవస్థానం వద్ద చెత్తను తరలించేందుకు ప్రభుత్వం అందించిన ఈ ఆటోను స్వచ్ఛంద్ర కార్పొరేషన్ డైరెక్టర్ చిన్ని శ్రీనివాసరావు, ఎంపీడీవో వరూధిని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈరోజు నుంచి గ్రామపంచాయతీ పరిధిలో ప్రతి ఇంటికి వెళ్లి చెత్త సేకరించడం జరుగుతుందని, గ్రామపంచాయతీలలో మెరుగైన పారిశుధ్యం లక్ష్యంగా ఈ ఆటోలను ప్రారంభించామని తెలిపారు. అనంతరం గ్రామంలోని ఇళ్ల వద్దకు వెళ్లి పరిసరాల పరిశుభ్రత పై స్థానికులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.



## వనరుల సమీకరణకు కృషి చేయాలి: ఎపియం

సి.యస్.పురం, మేజర్‌న్యూస్: గ్రామాల అభివృద్ధికి సంబంధించి వనరుల సమీకరణకు పొదుపు సంఘాల ప్రతినిధులు ప్రణాళికలు తయారు చేసుకుని లక్ష్యాన్ని సాధించడానికి కృషిచేయాలని వెలుగు ఎపియం యం. లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం సిఎస్‌పురంలోని వెలుగు కార్యాలయంలో గ్రామైఖ్య సంఘాల ప్రతినిధులకు గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు వనరుల సమీకరణపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపియం మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌళిక వసతులు, విద్య, వైద్యఆరోగ్యం, తాగునీరు, పరిశుభ్రత, జీవనోపాధి వనరులు తదితర అంశాలపై ప్రణాళికలు తయారు చేసుకుని లక్ష్యాలను సాధించడానికి డ్వాక్రా సంఘాల ప్రతినిధులు, మహిళలు కృషిచేయాలని ఎపియం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపియం లక్ష్మీనారాయణ, వెలుగు సిసిలు నారాయణమ్మ, మస్తాన్ రెడ్డి, కాశయ్య, సిబ్బంది, విఓఏలు పాల్గొన్నారు.



## ఉచిత వైద్యశిబిరం ఉపయోగించుకోవాలి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రజలు ఆరోగ్యవంతంగా ఉండాలని ఉచిత వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నట్లు ప్రజలు సద్వినియోగం చేసుకుని మంచి ఆరోగ్యవంతులుగా ఉండాలని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ పుండరీకాక్షరావు అన్నారు.బుధవారం మండలంలోని ముండ్లపాడు ప్రాథమిక పాఠశాల ఆవరణలో అరివేముల ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వైద్యాధికారి అధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి వివిధ వైద్యపరీక్షలు నిర్వహించి అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పుండరీకాక్షరావు మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యవంతంగా ఉండాలంటే శక్తివంతమైన పోషక పదార్థాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని అదేవిధంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మొక్కలు పెంచాలని అవసరమైన సమయంలో వైద్యపరీక్షలు చేయించుకుని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పుండరీకాక్షరావు, ప్రధానోపాధ్యాయుడు కె.చెన్నయ్య, ఉపాధ్యాయులు గాంధీ, వైద్యసిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.



## పంట నమోదు ఈ కెవైసి చేసుకోవాలి

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం బుద్దాం, యాజలి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ సుమంత్ కుమార్ మాట్లాడుతూ రైతులు ఈ రబీ సీజన్ కు సంబంధించిన పంట నమోదుతో పాటు ఈ కె వై సి కూడా తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు.రైతుల కోసం వాతావరణం, వివిధ పంటలకు సంబంధించిన కనీస మద్దతు ధరలు, పంటలను ఆశించే చీడ పీడల సమాచారం, భూసార పరీక్షల వివరాలు ఉంటాయని, అలాగే రైతులు తమ పంటను తామే స్వయంగా పంట నమోదు చేసుకోవడానికి కూడా యాప్ ద్వారా వెసులుబాటు కల్పించారని, కావున రైతులు ఈ సదుపాయాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. సొంత భూమి కలిగిన రైతులకు ప్రభుత్వం ఇస్తున్న సాగు సాయానికి సంబంధించిన పథకాలు పీఎం కిసాన్ ,అన్నదాత సుఖీభవ వర్తించాలంటే తప్పనిసరిగా ఫార్మర్ ఐడి పొంది ఉండాలని, ఇంకా చేయించుకోవాల్సిన రైతులు, వెంటనే గ్రామ వ్యవసాయ సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు తిరుమలేశ్వరరావు, యామిని, రైతులు పాల్గొన్నారు.